



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 07-01-2022 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 94 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ఎంత మంచి చేయగలిగితే

# అంత చేస్తాం

### ఉద్యోగ సంఘాలు ప్రాక్టికల్‌గా ఆలోచించాలి

### రాష్ట్ర ప్రభుత్వం మోయలేని విధంగా భారం ఉండకూడదు

### జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని 13 ఉద్యోగ సంఘాల నేతలు సమావేశంలో సీఎం జగన్



అమరావతి : ఉద్యోగ సంఘాలు ప్రాక్టికల్‌గా ఆలోచించాలని ఏపీ సీఎం జగన్ కోరారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సీఎం జగన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని 13 ఉద్యోగ సంఘాల నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉద్యోగ సంఘాలు చెప్పిన అన్ని అంశాలను నోట్ చేసుకున్నట్లు సీఎం చెప్పారు. అన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మోయలేని విధంగా భారం ఉండకూడదని.. ఉద్యోగ సంఘాలు సానుకూల దృక్పథంతో ఉండాలని కోరుతున్నట్లు

తరువాయి 2లో..

# చంద్రబాబుది పొత్తుల కోసం వెంపర్లాట

- దాదాపు 100 అంశాలపై కేంద్రానికి విజ్ఞాపనలు చేశాం
- ఫైవ్ స్టార్ రేటింగ్ విద్యుత్ పరికరాల ద్వారా జగనన్న కాలనీల్లో విద్యుత్ ఆదా
- నాడు - నేడు అమలు తర్వాత స్కూళ్లలో పెరిగిన పిల్లల సంఖ్య
- థర్డ్ వేవ్ విస్తరిస్తుందని నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్(ఎన్.టి.ఎ.జి) హెచ్చరిస్తోంది
- ట్విట్టర్ లో ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పొత్తుల కోసం ఇప్పటి నుండే పాకులాడుతున్నడని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విమర్శించారు. గురువారం నాడు విజయసాయిరెడ్డి పలు అంశాలపై ట్విట్టర్ లో స్పందించారు. మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పంలో తెలుగుదేశం పార్టీ ఓడిపోయాక ఇప్పుడు చంద్రబాబుకి సొంత నియోజకవర్గం గుర్తుకు వచ్చిందని ఆయన ఎద్దేవా చేశారు.పిల్లి శాపనార్థాలు పెట్టినట్లు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వాన్ని చంద్రబాబు విమర్శలు చేస్తున్నరని ఆయన మండిపడ్డారు. ఢిల్లీలో సిఎం జగన్ మోహన్ రడ్డి ఎవరెవరిని కలిశారు, రాష్ట్ర సమస్యలను కేంద్రం దృష్టికి ఎలా తీసుకెళ్లారో నేషనల్ మీడియా చక్కగా రాసిందని చెప్పారు. రాష్ట్రానికి సంబంధించిన దాదాపు వంద అంశాలపై కేంద్ర పెద్దలకు విజ్ఞాపనలు చేశామన్నారు. ఢిల్లీ వెళ్లి ఏం

తరువాయి 2లో..

## పోర్టు బ్లెయిర్ లో వాణిజ్య శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశం



వాణిజ్య శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటి చైర్మెన్ విజయసాయిరెడ్డి అధ్యక్షతన జిల్లాలను ఎగుమతుల హబ్ గా అభివృద్ధి చేసేందుకు “ఒక జిల్లా నుంచి ఒక ఉత్పత్తి ఎగుమతి” అజెండా గా పోర్ట్ బ్లెయిర్ లో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఈ స్టాండింగ్ కమిటీ లోని ఎంపీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు..ఈ పోర్టు బ్లెయర్ పర్యటనకు సంబంధించిన పోటోలు,విడియోలు ఆయన ట్విట్టర్ లో పోస్టు చేశారు.

## కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్లా

### భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడం రాష్ట్ర ప్రభుత్వానికి రివాజుగా మారిందని భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సైతం రాష్ట్ర ప్రభుత్వ స్టిక్కర్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. చెత్త పన్ను విషయంలో అధికార పార్టీ నాయకుల మాటలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలో జీవీఎలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయట్లేదని మండిపడ్డారు. మిర్చి పంటపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సీఎంకు లేఖ రాసినట్లు జీవీఎల్ చెప్పారు. గుంటూరు జిల్లా గురజాల నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల్లో మిర్చి పంటను పరిశీలించినట్లు తెలిపారు. పంటకు తెగుళ్లతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని జీవీఎల్ లేఖలో పేర్కొన్నారు.

## టెస్టుల వేగం పెంచండి.. 9 రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు!

### *లేకుండా వైరస్ కట్టడి సాధ్యం కాదన్న కేంద్ర ఆరోగ్యశాఖ*

దిల్లీ: ఒమిక్రాన్ వేరియంట్ ప్రభావంతో దేశవ్యాప్తంగా కొవిడ్ ఉద్ధృతి ఊహించని రీతిలో పెరుగుతోన్న విషయం తెలిసిందే. విస్తృత వేగం, అధిక ప్రాబల్యం కలిగిన ఈ వేరియంట్ వ్యాప్తితో కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వైరస్ తీవ్రత క్రమంగా పెరుగుతోన్న రాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యశాఖ మరోసారి అప్రమత్తం చేసింది. ముఖ్యంగా 9 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో టెస్టుల సంఖ్యను భారీగా పెంచాలని కోరింది. ఇన్‌ఫెక్షన్ సోకిన వ్యక్తుల నుంచి ఇతరులకు వైరస్ వ్యాప్తి చెందకుండా కట్టడి చర్యలు చేపట్టాలని సూచిస్తూ ఆయా రాష్ట్రాలకు మరోసారి లేఖ రాసింది. తమిళనాడు, పంజాబ్, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మిజోరం, మేఘాలయా, జమ్మూ, కశ్మీర్‌తో పాటు బిహార్ రాష్ట్రాల్లో కొవిడ్ పరీక్షలు తక్కువ చేయడం పట్ల కేంద్ర ఆరోగ్యశాఖ ఆందోళన వ్యక్తం చేసింది. ఓవైపు కేసుల సంఖ్య, పాజిటివిటీ రేటు పెరుగుతున్నా టెస్టుల సంఖ్య పెంచకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆశించిన స్థాయిలో కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేయకపోతే వైరస్ వ్యాప్తిని అంచనా వేయడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. వ్యాక్సినేషన్ రేటు అధికంగా ఉన్న దేశాల్లోనూ ఆందోళనకర వేరియంట్ విజృంభణతో కేసుల సంఖ్య విపరీతంగా

తరువాయి 2లో..


## గీతం రీసెర్చి అడ్మిషన్లు ఫిబ్రవరి 12న “ఆర్‌సెట్”

వార్త8లో..




# స్వల్ప మొత్తంతోనే సంపూర్ణ గృహహక్కు

- ఓటీఎస్ పథకంపై చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారు
- ఓటీఎస్ పై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలి
- రాష్ట్రంలోనే ఓటీఎస్ లో జిల్లా ముందువరుసలో ఉంది
- రోడ్డు భద్రత నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి
- టెలీ కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం(విజయభాను న్యూస్) :

స్వల్ప మొత్తాన్ని ఓటీఎస్ ద్వారా చెల్లిస్తే చాలు లబ్దిదారులకు సంపూర్ణ గృహహక్కు లభిస్తుందని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాతకర్, జిల్లాలోని ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు, సంబంధిత అధికారులుతో టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంలో లబ్ధిదారుడికి వాళ్ల ఇళ్లపై సర్వహక్కులు కల్పించి, వాటిని భవిశ్యత్తులో అమ్ముకోవడానికి, బహుమతిగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి, బ్యాంకుల నుంచి లోన్లు పొందడానికి ఏ రకమైన ఇబ్బంది ఉండదన్నారు. ప్రభుత్వమే వారి పేరుమీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తుందని, భవిష్యత్తులో ఏ విధమైన ఇతర లింకు డాక్యుమెంట్లు అవసరం లేకుండా, ప్రభుత్వం ఇచ్చిన రిజిస్టర్డ్ డాక్యుమెంటుతో అమ్ముకుని నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

పేదలకు సంపూర్ణ హక్కులు కల్పించాలని, వారి ఇళ్లపై వారికి అధికారాలను ఇవ్వాలని ఏనాడు ఆలోచించని చంద్రబాబు, ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీఎస్ పథకంపై అసత్య ప్రచారానికి ఒడిగడుతున్నారన్నారు. దాన్ని ఏవిధంగానైనా అడ్డుకోవాలనే దురుద్దేశ్యంతో ఈ పథకంపై తప్పుడు ప్రచారాలు చేయడంతో పాటు గ్రామస్థాయిలో పనిచేసే అధికారుల మీద ఒత్తిడి పెంచుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల్లో అవగాహన కల్పించడం అనేది ప్రభుత్వ బాధ్యత అని సూచించారు. అందుకుగాను వైఎస్ జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్లు కానీ, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది కానీ నిరంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. వీరందరి కృషి ఫలితంగా రాష్ట్రంలోనే ఓటీఎస్ లో జిల్లా ముందువరుసలో ఉందన్నారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా వెంటనే పూర్తిచేయడానికి కృషి చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భాన్ని ప్రస్తావిస్తూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే గమ్యాన్ని చేరుస్తుందని అందువల్ల ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ చెప్పారు.

## టేక్ హెూమ్ రేషన్ పంపిణీ చేసిన సర్పంచ్ మల్లేశ్వరి



వి మాడుగుల విజయ భాను న్యూస్ : టేక్ హెూమ్ రేషన్ ద్వారా గర్భిణీలకు పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని జాలం పల్లి సర్పంచ్ గనుతురి దార మల్లేశ్వరి పేర్కొన్నారు. బుధవారం జాలం పల్లి పంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు ఆమె టేక్ హెూమ్ రేషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం ధరించిన మహిళలు, బాలింతలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, పోషకాహారం తీసుకోవాలో వివరించారు. గర్భవతి అయిన రోజు నుండి కనీసం రోజుకు రెండు గంటలు విశ్రాంతి తీసుకోవాలని, టి.టి ఇంజెక్షన్ గురించి, అయోడిన్ ఉప్పు వాడకం గురించి, బరువు పెరుగుదల గురించి వివరించారు. అలాగే జననీ సురక్ష, వైఎస్ఆర్ కిట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, లబ్ధిదారులు అత్తలు, భర్తలు పాల్గొన్నారు.

## 15 నుండి 18 సంవత్సరాల వారు కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలి



వి మాడుగుల విజయ భాను న్యూస్ : మండలంలో 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వయసు ఉన్నవారు తప్పనిసరిగా కోవిడ్ కో వ్యాక్సిన్ వేయించుకోవాలని ఎంపీడీవో పోల్ నాయుడు గురువారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారికి వ్యాక్సిన్ అందించడంలో కార్యదర్శులు, వాలంటీర్లు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు.

## పాడి రైతులకు సంక్రాంతి నగదు బదిలీ



యలమంచిలి (విజయభాను న్యూస్) : యలమంచిలి యూనిట్ ఏ.ఎస్.పేట బి.సి.సి.పరిధి లో ఉన్న జి.భీమవరం, లాలమ్ కొత్తూరు,అడ్డం,మాశయ్య పేట పాల ఉత్పత్తి దారుల సంస్థల నందు 2020-2021 ఆర్థిక సంవత్సరములో పాలు సరఫరా చేసిన 355 మంది పాడి రైతులకు 10,23,564.94 రూపాయిలు విత్ హెల్డ్ ప్రైస్ (సంక్రాంతి) నగదు బదిలీ బోర్డు డైరెక్టరు మల సాల రమణారావు వారి చేతుల మీదుగా చెక్కులను పాడి రైతుల వ్యక్తిగత బ్యాంక్ అకౌ0ట్లకు అన్ లైన్ చేయుట జరిగినది. ఈ కార్యక్రమములో యూనిట్ మేనేజర్ నాగేశ్వరరావు మరియు ఆయా గ్రామము ల పెద్దలు,పాడిరైతులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జెడ్పీ ఛైర్మన్



శ్రీకాకుళం : ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలోని కంచిలి మండలం ఎం.ఎస్. పల్లి గ్రామంలో గల ఏ.పి.మోడల్ స్కూల్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి పిరియా విజయ సాయిరాజ్ గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించిన ఆమె విద్యార్దులకు అందించే మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించి, స్వయంగా తిని తెలుసుకున్నారు. తదనంతరం బాలికల వసతి ( హాస్టల్ )ని తనిఖి చేసి, విద్యార్దులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పిరియా సాయిరాజ్, మండల పరిషత్ అధ్యక్షులు పైలా దేవదాస్ రెడ్డి, కంచిలి జిల్లాపరిషత్ ప్రాదేశిక సభ్యులు ఇప్పిలి కృష్ణ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వజ్జ మృత్యు0జయ రావు, సర్పంచులు లడ్డు కేశవ్ పాత్రో, కోనపల సురేష్ , డొక్కరి బలరాం, పైలా మోహన్ రావు, గణప సింహాచలం గుమ్మడి రాందాస్, డొక్కరి నారాయణ రావు, వంజరణ కృష్ణ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



గాజువాక : (విజయభాను న్యూస్ ): భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పేదలకు అందిస్తున్న ముద్ర లోన్లు,ప్రధానమంత్రి ఆవాస్ యోజన(హౌసింగ్ పర్ ఆల్) ప్రధానమంత్రి ఉజ్వలయోజన్, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీమ్,స్మార్ట్ సిటీస్ మిషన్,గ్రామీణ సడక్ యోజన,అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి గరిభ్ కళ్యాణ్ యోజన , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,ఉచిత కోవిడ్ వ్యాక్సినేసన్,పి.యం కేర్స్ ఫర్ చిల్డ్రన్ వంటి కేంద్రప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆర్టికల్ 370, సర్జికల్ స్ట్రైక్స్,త్రిపుల్ తలాక్,శ్రీ రామజన్మభూమి మందిర నిర్మాణం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో రూపొందించిన ఆంగ్ల నూతన సంవత్సరం 2022 క్యాలెండర్ ని బీజేపి ఎం.పి జి.వి.ఎల్ నరసింహారావు, ఎం.ఎల్.సి పి.వి.ఎన్ మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు ,జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపి కార్యకర్తలకు కేంద్రప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ క్యాలెండర్ రూపొందిన గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒ.బి.సి మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి బొండా యల్లాజీరావు గారు,కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు,ఉక్కునగరం మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, బాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దృష్ప్రభావాలపై అవగాహన ...




గాజువాక (విజయభాను న్యూస్) : మాధకద్రవ్యాల వినియాగం వల్ల కలిగే దృష్ప్రబావాలపై ఐ .సి.డి.ఎస్ ,అర్బన్ -1 సెక్టార్ -2 అంగన్వాడీ కార్యకర్తలు జీవీఎంసీ 47 వ వార్డు పరిధి రాంజీ ఎస్టేట్ పరిశర ప్రాంతాల్లో గురువారం ( సే . ఎస్ .టూ లైఫ్ - నో .టూ .డ్రగ్ ) అనే నినాదంతో ప్లకార్డ్స్ ప్రదర్శిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఎక్కువగా యువత మాధకద్రవ్యాలకు బానిసై వారి భవిష్యత్ ను అంధకారం లోకి నెట్టుకుంటున్నారని దింతో అనారోగ్యానికి గురై చిన్న వయస్సులోనే మృత్యువాత పడుతున్నారని వివరించారు. మాధకద్రవ్యాలకు దూరంగా వుంటూ బావితరాల వారికి అదర్శప్రాయం కావలని కోరారు . కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు , విద్యార్ధులు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌పి టీన్స్ కోవిడ్ వ్యాక్సినేషన్ కు నాంది పలికిన హెచ్ పీసీల్ విశాఖ రిఫైనరీ



ములగాడ : (విజయభాను న్యూస్ ): కోవిడ్ తగిన ప్రవర్తనను అనుసరించడం, తమను తాము రక్షించుకోవడం ఉద్యోగులు, వాటాదారులందరికీ బాధ్యత వహించాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (విఆర్ )రతన్ రాజ్ సూచించారు. ఈ దిశలో, 'హెచ్ పి టీన్స్' (15 నుండి 18 సంవత్సరాలు), హెచ్ పీసీల్ ఉద్యోగుల టీనేజ్ పిల్లలకు కోవిడ్- 19కి వ్యతిరేకంగా మొట్టమొదటి ప్రత్యేకమైన టీకా డ్రైవ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 'హెచ్ పి టీన్స్' ఉద్యోగుల నుండి ప్రోత్సాహకరమైన ప్రతిస్పందన వచ్చింది. హెడ్-హెచ్ ఆర్ నగేష్ మాట్లాడుతూ, హెచ్ పి టీన్స్ తమ రక్షణను వదులుకోవద్దని, అన్ని కోవిడ్ ప్రోటోకాలను అనుసరించాలని, స్వీయ- బాధ్యత వహించాలని, వ్యాక్సినేషన్ తీసుకోవడానికి చురుకుగా ముందుకు వచ్చినందుకు 'హెచ్ పి టీన్స్'కి ధన్యవాదాలు తెలిపారు. కోవిడ్-19 నుండి మా ఉద్యోగులు, కుటుంబ సభ్యులను రక్షించడానికి జాగ్రత్తలు, చర్యలు తీసుకోవడంలో హెచ్ పీసీల్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

## చంద్రబాబుది పొత్తుల కోసం వెంపర్లాట

సాధించారో చెప్పమని అడుగుతున్న తెలుగుదేశం పార్టీకి ప్రజలే క్లియర్ గా చెబుతారని,ఓపిక పట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో ఫైవ్ స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాల ద్వారా ఏటా రూ.539.7 కోట్ల విలువైన విద్యుత్‌ను ఆదా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు.లబ్ధిదారుల ఆమోదంతో ప్రతి ఇంటికీ నాలుగు ఎల్ఈడీ బల్బులు, రెండు ట్యూబ్ లైట్లు, రెండు ఎనర్జీ ఎఫిషియెంట్ ఫ్యాన్లు అందించనుందని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక మనబడి నాడు-నేడు కార్యక్రమం వల్ల ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందనన్నారు. పాఠశాలలో పెరిగిన పిల్లల సంఖ్యకు తగినట్టుగా మౌలిక వసతులు, బోధన సిబ్బంది చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారని ఆయన వెల్లడించారు.

దేశంలో కోవిడ్, ఒమిక్రాన్ కేసులు పెరుగుతున్న తీరు చూస్తుంటే థర్డ్ వేవ్ త్వరలోనే విస్తరిస్తుందని నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ (ఎన్.టి.ఎ.జి) హెచ్చరిస్తోందని చెప్పారు.గతంతో పోలిస్తే వ్యాధి తీవ్రత అంతగా ఉండకపోయినా హాస్పిటల్స్ పై ఒకేసారి భారం పడకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఆయన సూచించారు.

## ఎంత మంచి చేయగలిగితే అంత చేస్తాం

తెలిపారు. ఎంత మంచి చేయగలిగితే అంత చేస్తానని.. మంచి చేయాలనే తపనతోనే ఉన్నట్లు సీఎం వివరించారు. రెండు మూడు రోజుల్లో పీఆర్‌సీపై ప్రకటన చేస్తామని సీఎం జగన్ వెల్లడించారు. 71 డిమాండ్లతో ఉద్యోగ సంఘాలు ఇప్పటికే ప్రభుత్వానికి నోటీసు ఇచ్చాయి. దీనిపై సీఎస్, ఇతర అధికారులు చర్చలు జరిపినప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదు. వీటిలో ప్రధానంగా పీఆర్సీ, సీపీఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సర్వీసులు పర్మినెంట్ చేయడం తదితర డిమాండ్లు ఉన్నాయి. వీటిని సత్వరమే పరిష్కరించాలని ఆయా సంఘాల నేతలు సీఎంను కోరుతున్నారు. ఉద్యోగులు 55 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల సీఎస్ కమిటీ 14.29 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీన్ని ఉద్యోగ సంఘాలు తిరస్కరించాయి. తమకు 55 శాతం ఫిట్‌మెంట్ ఇస్తేనే ఆమోదయోగ్యంగా ఉంటుందని పునరుద్ఘాటించాయి. కరోనా పరిస్థితులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 14.29 శాతానికి అంగీకరించాలని ప్రభుత్వ వర్గాలు చెప్పినప్పటికీ ఉద్యోగులు వెనక్కితగ్గలేదు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో ఉద్యోగ సంఘాలు సీఎం జగన్‌తో చర్చలు జరిపాయి.

**ఉద్యోగ వ్యవస్థ మొత్తానికీ ఒకే జీవో ఇవ్వాలి : ఉద్యోగ సంఘాలు**

సీఎం జగన్‌తో భేటీ అనంతరం ఉద్యోగ సంఘాల నేతలు మీడియాతో మాట్లాడుతూ.. "11వ వేతన సవరణ సంఘం నివేదికపై చర్చలు జరిగాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై ఆర్థిక శాఖ కార్యదర్శి వివరించారు. గత ఆర్థిక సంఘం ఇచ్చిన ఫిట్‌మెంట్‌లపై వివరించారు. ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని దృష్టితో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని కోరాం. 2010లో వేతన సవరణ సంఘం వేతనాలపై అధ్యయనం చేసింది. నాడు 27 శాతం సిఫార్సు చేస్తే నాటి ప్రభుత్వం 39 శాతం ఇచ్చింది. 2010లోనే వేతనాల పెరుగదల శాస్త్రీయంగా జరిగింది. ఇక 2022లో ఎంత శాతం వేతనాలు పెంచాలో ఆలోచించాలని సీఎంని కోరాం. పింఛన్‌దారులకు ఉన్న రాయితీని తగ్గించే ప్రతిపాదనలు అంగీకరించవద్దని చెప్పాం. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని క్రమబద్ధీకరించలేదు. వారి జీతభత్యాలను పెంచలేదు. వారి వేతనాలపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరాం. ఒప్పంద, పొరుగు సేవల సిబ్బంది జీతాలు పెరగాల్సి ఉంది. ఉద్యోగ వ్యవస్థ మొత్తానికీ ఒకే జీవో ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం" అని వివరించారు.

## టెస్టుల వేగం పెంచండి.. 9 రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు!

పెరుగుతున్న విషయాన్ని కేంద్ర ఆరోగ్యశాఖ అదనపు కార్యదర్శి ఆర్తి అహుజా ప్రస్తావించారు. అందుకే వైరస్ విజృంభణ ప్రారంభ దశలోనే దీనికి అడ్డుకట్ట వేయాలంటే కొవిడ్ టెస్టులను భారీగా పెంచాల్సిన అవసరాన్ని ఉద్ఘాటించారు. ఇందుకోసం కావాల్సిన టెస్టు కిట్లను, పరీక్షా కేంద్రాలు, అవసరమైన పరికరాల లభ్యతపై ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని తొమ్మిది రాష్ట్రాలకు సూచించారు. ఇదిలాఉంటే, రోజురోజుకు దేశవ్యాప్తంగా కొవిడ్ కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. గడిచిన 24గంటల్లోనే 90వేల కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో ఒక్కరోజే 495 ఒమిక్రాన్ కేసులు బయటపడ్డాయి. దీంతో దేశంలో కొత్త వేరియంట్ కేసుల సంఖ్య 2630కి చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. అయితే, ఒమిక్రాన్ నిర్ధారిత కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ వాస్తవ కేసుల సంఖ్య భారీగా ఉండవచ్చని ఆరోగ్యరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## సన్ గ్రీన్ ఆధ్వర్యంలో విశాఖ సంక్రాంతి సంబరాలు




విశాఖ సిటీ (విజయభాను న్యూస్): సన్ గ్రీన్ సీఈఓ శృతి తన తండ్రి సూర్య నారాయణ పేరు మీద సూర్య ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో మూడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలతో విశాఖ లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు 32 వ వార్డ్ కార్పొరేటర్ కందుల నాగరాజు తెలిపారు. జనవరి 9 న మహిళలకు రంగోలి , అలాగే పిండి వంటల పోటీలు మరియు పిల్లలకు సాంప్రదాయ దుస్తుల పోటీలు. జనవరి 10న కూరగాయలతో వివిధ ఆకృతులు ఎక్సిబిషన్ , సెల్ఫీ కాంటెస్ట్ , జనవరి 11 న సంక్రాంతి మహాలక్ష్మి కాంటెస్ట్ , గాలి పతంగుల పండగ మరియు బహుమతుల ప్రధానం ఉంటుందని, ఈ చక్కటి కార్యక్రమానికి ఈవెంట్ మానేజిమెంట్ వీరుమామ చేస్తున్నారని, పండగ ను అందరు సంతోషం గా కోవిడ్ నిబంధనలతో చేసుకుందామని శృతి పిలుపునిచ్చారు. విశాఖ లో ఇలాంటి కార్యక్రమం చేపట్టాలనే మంచి ఉద్దేశం తో శృతి ముందుకు రావడం ఎంతో సంతోషమని, సంక్రాంతి అనగానే మన పెద్దలు గుర్తుకు వొస్తారని, అందుకే తన తండ్రి పేరు మీద ఇప్పటికే ఫార్మర్స్ డే మరియు ఎన్నో కార్యక్రమాలు చేసి ఈ మధ్యకాలం లో ఢిల్లీ లో జరిగిన అవార్డ్స్ కార్యక్రమం లో ఇండియన్ ఐకాన్ అవార్డు జాతీయ క్రీడా శాఖ మాత్యులు మామ నటుంగ్ చేతుల మీదుగా అందుకున్నారని , ఇక ఈ పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి బహుమతులు ఉంటాయని వీరుమామ తెలిపారు.

## మన్యం బంద్ సంపూర్ణంగా విజయవంతం




అరకు లోయ (విజయభాను న్యూస్) : రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ సందర్భంగా విశాఖ ఏజెన్సీ అరకులోయలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కీల్లో, సురేంద్ర అలాగే సిఐటియు అరకు వేలి మండల కార్యదర్శి పొద్దు, బాలదేవు ఈ సందర్భంగా ఇరువురు ఉద్యమ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం పోలీసులు మన్యం బంద్ ను భగ్నం చేయాలని చూసిన మన్యం బంద్ సంపూర్ణంగా విజయవంతం జరిగింది అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి మాతృభాష వాలంటీర్లకు రెన్యువల్ చేయాలని జీవో నెంబర్ -3ను చట్టబద్ధం చేయాలని నూతన అటవి పాలసీ విధానం రద్దు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా గిరిజన విద్యార్థులకు మే చ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం అలాగే మాతృ భాష వాలంటీర్ల సంఘం ఎస్ ఎఫ్ ఐ కలిసి రాష్ట్రవ్యాప్తంగా మన్యం బంద్ ను పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ను విజయవంతం చేసిన వివిధ ప్రజా సంఘాలకు మరియు ప్రజానీకానికి గిరిజన సంఘం విశాఖ జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలుపారు ఈ కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులు పాలొగొన్నారు.

## 'సి' బుక్ పడిపోయినది

యానాం జిక్రియ నగర్‌కు చెందిన కుంచే సూర్యనారాయణ S/o. కె.రెడ్డిలకు చెందిన సి బుక్ PY04-4284 పడిపోయింది. డిసెంబరు 27వతేదీన ఇంటి వద్ద నుండి మోటారు వాహనంపై వెళ్తుండగా హై స్కూలు రోడ్డు మార్గంలో పడిపోయింది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియకోరుచున్నాము

కుంచే సూర్యనారాయణ,
S/o.కె.రెడ్డి
Dr No: 8-1-094,
6th Cross Road
జిక్రియ నగర్, యానాం.

**Cell No: 9441239185**

## ఉచిత భూమి పట్టా పడిపోయింది

యానాం ఫరంపేటకు చెందిన (లేటు) యడ్ల రామలక్ష్మి W/o. (లేటు) యడ్ల వెంకటరెడ్డికి చెందిన ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత భూమి పట్టా పడిపోయింది. డిసెంబరు 23వ తేదీన ఫరంపేటలో వున్న భూమికి పన్ను రెవెన్యూశాఖ చెల్లించడానికి వెళ్ళుతుండగా విష్ణులయం వీధిలో పడిపోయింది. భూపట్టా నెంబరు బ్లాకు నెంబరు 5, స్థలం నెంబరు 11/72, 15/21 గా నిర్ధారించి ఇచ్చారు. ఇది ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియకోరుచున్నాము.

యడ్ల కృప
W/o. లేటు యడ్ల గంగాధర్ వెంకట్రావు
Dr No: 4-4-036
కాకివారి వీధి, యానాం

**Cell No: 9030849877**

# మూడు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : మండలంలోని తూటిపాల గెడ్డలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో మాకవరపాలెం ఎస్సై రామకృష్ణరావు దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను స్వాదీనం చేసుకున్నారు. వీటిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇసుక రవాణా, నాటుసారా విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచామన్నారు.

# మర్డర్ కేసును ఛేదించిన పరవాడ పోలీసులు



పరవాడ (విజయభాను న్యూస్) : మృతుడు వియ్యపు అఖిలేష్ తన భార్య స్వాతితో కలిసి ముద్దాయిలు ఉంటున్న వీధిలోనే నివాసం ఉంటు న్నారు.అఖిలేష్ బార్య స్వాతి మరియు సంతోష్ లక్ష్మి అనే అమ్మాయి ఒకే డ్వాక్రా గ్రూపు లోనే సభ్యులుగా ఉన్నారు. ఈవిధంగా అఖిలేష్ సంతోష్ లక్ష్మితో పరిచయం పెంచి కున్నారు. ఆ తరువాత2021 మార్చినెలలో అఖిలేష్ సంతోష్ లక్ష్మినితీసుకోని అనకాపల్లి వెళ్ళిపోయాడు. అతరువాత మరల సంతోష్ లక్ష్మిని మరియు అమె ఇద్దరుపిల్లలునుతీసుకోని పద్మనాభం వెళ్ళిపోయాడు.సుమారు పదిరోజులు తరువాత పోలీసువారు వాళ్ళుపట్టుకోని మల్కిపురం పోలీసుస్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి సంతోష్ లక్ష్మిని వారి కుటుంబ సభ్యులుకు అప్పగించారు.సంతోష్ లక్ష్మికుటుంబసభ్యులు మరియు ముద్దాయిలు మరల ఇలాచేస్తే నీఅంతుచూస్తామనీ అఖిలేష్ కువార్నింగ్ ఇచ్చారు అన్నారు.మరలా 2021వ సంవత్సరం జూన్ నెలలో అఖిలేష్ సంతోష్ లక్ష్మినితీసుకోని ఎక్కడకో వెళ్ళి పోయాడు. గతంలో పద్మనాభం వెళ్ళిపోయాడు. మరలా ఇప్పుడు కూడా అఖిలేష్ పద్మనాభం వెళ్ళిఉంటారు అని ముద్దాయిలు గాలించారు. సామాన్లుకోసం పద్మనాభం వచ్చిన అఖిలేషన్ ను ఒకముద్దాయిచూసి మిగతా ఇద్దరు ముద్దాయిలుకు తెలియ పరిచారు. ముగ్గురుముద్దాయిలు కలిసి అఖిలేషన్ ను పద్మనాభం నుండి నిలికుండీలు జంక్షన్ వద్దకు తుసుకువెళ్ళి మర్డర్ చేసారు.చనిపోయిన వ్యక్తికాల్ డేటా మరియు ముద్దాయిలు కాల్ డేటా ప్రకారం ఈకేసును పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు అద్వర్యంలో ఎస్ఐ రమేష్ కేసును చేధించారు. ఈ కేసులో ముగ్గురు ముద్దాయిలును అరెస్టుచేసి రిమాండ్ కు తరిలించారు.

### 48 గంటల్లో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

భీమునిపట్నం : జీవిఎంసి రెండవ వార్డ్ పద్మావతి నర్సింగ్ హెూమ్ ఆదర్సనగర్ వద్ద కొన్ని రోజులుగా కరెంట్ లో ఓల్టేజ్ తో ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయం 2వ వార్డు ఇంఛార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి కి తెలియజేయగా ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు దృష్టికి తెలియజేశారు.

# పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో ఓఎన్జీసి చెందిన ఉన్నతాధికారులతో కలిసి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామితో భేటీ...



యానాం (విజయభాను న్యూస్) : మత్స్యకారులకు సంబంధించి ఓఎన్జీసి సంస్థ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నవంబరు 8వతేదీ, గత నెల 20వ తేదీన మల్లాడి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామితో పాటు ఓఎన్జీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మత్స్య శాఖ కార్యదర్శి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ ఇతర ఉన్నత అధికారులకు వ్రాతపూర్వకంగా లేఖ...

ఈ అంశాలకు సంబంధించి పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి నేతృత్వంలో అత్యవసర సమావేశం... హాజరైన ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఓఎన్జీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పుదుచ్చేరి మత్స్యశాఖ పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు...

ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు చికిత్సాలయంలో చికిత్స తీసుకున్నప్పటికీ ముఖ్యమైన సమావేశం కావడంతో హాజరైన మల్లాడి...

మత్స్యకారులు ఇచ్చిన ఏడున్నార నెలలుకు సంబంధించిన నష్టపరిహారంలో గతంలో 3356 మందికి ఇవ్వడం జరిగింది. మిగిలిన 1726 మందికి 7రోజుల్లో ఇచ్చేందుకు అంగీకారం...

ప్రస్తుతం చేయనున్న నూతన పైప్లైన్ పనులకు సంబంధించి ఆరు నెలలకు అడ్వాన్స్ గా నష్ట పరిహారం 5082 మందికి మరో వారం రోజుల్లో ఇచ్చేందుకు అంగీకారం... ఈ రెండు నష్టపరిహార మొత్తాలను పుదుచ్చేరి మత్స్యశాఖ డిస్కవర్డ్ ఖాతాలో జమ చేసేందుకు వ్రాత పూర్వక అంగీకారం...

అంబేద్కర్ విజ్ఞాన భవన్ నిర్వహణకు సంబంధించి తక్షణం 50 లక్షలు విడుదల చేసేందుకు అంగీకారం... జమ చేసే ఖాతా వివరాలు తెలపాలని కోరిన ఓఎన్జీసి అధికారులు...

దరియాలతిప్పలోని ఎస్సీ సొసైటీకి సంబంధించిన 191 మందికి రెండు లక్షల చొప్పున నష్టపరిహారాన్ని 30 రోజుల్లో ఇచ్చేందుకు అంగీకారం...

అదేవిధంగా మున్సిపాలిటీకి సంబంధించి 110 అభివృద్ధి పనుల నిమిత్తం ఇప్పటికే ఒక కోటి నలభై మూడు లక్షలు ఇవ్వడం జరిగింది మిగిలిన రెండు కోట్ల ఐదు లక్షల రూపాయలను మరో వారంలో డిపాజిట్ చేసేందుకు అధి కారులు అంగీకారం...

అదే విధంగా మరో 33 అభివృద్ధి పనులకు సంబంధించి అంగీకరించిన 19 కోట్ల 50 లక్షలు మొత్తాన్ని పుదుచ్చేరి కలెక్టర్ యానవా పరిపాలనాధికారి సంయుక్త ఖాతాలో జమ చేయాలని నిర్ణయం... గత పది రోజులుగా తన ఆరోగ్య సంబంధిత అంశాలపై ప్రత్యేక చికిత్సాలయంలో ఉన్నప్పటికీ యానాం పై ఉన్న మక్కువతోటి అక్కడ నుండి రిలీవ్ అయ్యి ఈసమావేశానికి హాజరై తిరిగి చికిత్సాలయంకు వెళ్లిన వ్యక్తి మన మల్లాడి...

యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కొండమురి శ్రీహరి కుసుమ కుమార్ పై దాడికి పాల్పడటం అమానుషమని ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లాడి శామ్యూల్ పేర్కొన్నారు. స్థానిక యగ్ర గార్డెన్స్ లో జరిగిన మీడియా సమావేశంలో నాయకులు మల్లాడి శామ్యూల్, గిడ్ల చంద్రరావు, పెండెం సూర్య ప్రకాష్,గుత్తుల రామారావు, మల్లాడి సత్తిబాబు బృందం శ్రీహరి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.యానాం ఎమ్మెల్యేపై కొండమూరు శ్రీహరి కుసుమ కుమార్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని వారు తప్పుబట్టారు.ఒక ప్రజా ప్రతినిధిని అసభ్యకరంగా దూషించడం సమంజసం కాదన్నారు.

ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి మరలా దాడులకు పాల్పడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడికి పాల్పడి తే పోలీసులు మాత్రం ప్రేక్షక పాత్ర ను వహించారని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు షేర్ కృష్ణ, శ్రీమంతుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అనధికార పార్కింగ్‌తో అవస్థలు

**- మహిళా కళాశాల ఆనుకుని వ్యాపారాలతో విద్యార్థినులకు ఇబ్బందులు**

**- ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి**




ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వ విద్యాలయంకు చెందిన శివాజిపాలెంలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రహారీ గోడను ఆనుకుని పదుల సంఖ్యలో వాహనాలను అనధికారికంగా పార్కింగ్‌చేసి వదిలేస్తున్నారు. దీని కారణంగా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి వాపోయారు. కళాశాల గేటుకు రెండు వైపులా నెలల తరబడి వాహనాలు నిలిపివేస్తున్నారని, దీని కారణంగా విద్యార్థినుల బధ్రతకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రాత్రివేళల్లో మందుబాబులు సైతం ఇక్కడకు రావడం, సమస్యలు సృష్టించడం జరుగుతోందన్నారు. పోలీసు శాఖ, జీవీఎంసీ అధికారులు సత్వరం దీనిపై దృష్టిసారించి వాహనాలను ఇక్కడ నుంచి తొలగించే చర్యలు చేపట్టాలని కోరారు. కళాశాల ప్రహరీ గోడను ఆనుకుని ఇసుక, పిక్క, ఇటుక వ్యాపారాలు చేస్తున్నారని, రాత్రివేళల్లో వీరు లారీలలో వీటిని తెచ్చి ఇక్కడ డంపింగ్ చేస్తున్నా రన్నారు. భారీ వాహనాలు ఢీకొట్టి వర్సిటీ ప్రధాన రక్షణ గోడ దెబ్బ తిందన్నరు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రహరీ ఈ వ్యాపారుల స్వలాభం కారణంగా దెబ్బతిని కూలడానికి సిద్దంగా ఉందన్నారు. వీటిని తొలగించాలని వ్యాపారులకు పలుమార్లు చెప్పామని, వారు నిర్లక్ష్యంగా వ్యహరించడమే కాకుండా, తమపై తిరగబడుతున్నారన్నారు. వర్సిటీ గోడను అనుకుని వివిధ వ్యాపార దుకాణాలు వెలుస్తున్నాయి, వీటి కారణంగా ఆకతాయిల బెడద ఎదురవుతోందని, కళాశాలకు వచ్చే విద్యార్థినులు సమస్యలు ఎదుర్కొం టున్నారన్నారు. పోలీసుశాఖ, జీవీఎంసీ అధికారులు వీటిపై స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# అనాథలను అక్కున చేర్చుకొనే.. 'అమృతాలయ'.. వివేకానంద సంస్థ..



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : అనాథలను అక్కున చేర్చుకొనే.. "అమృతాలయం"..వివేకానంద సంస్థ అని రౌండ్ టేబుల్ సంస్థ సభ్యుడు మక్సూద్ అహ్మద్ కొనియాడారు.

వివేకానంద జయంతోత్సవాల సందర్భంగా రౌండ్ టేబుల్ సేవా సంస్థ.. వివేకానంద సంస్థలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. అనాధ లకు, కూలీలకు, వలస కార్మికులకు నిరు పేదలకు.. ఘనంగా అన్నదానం చేసింది. నిత్యం వందలాది మంది ఆకలి తీరుస్తోన్న.. వివేకానంద సంస్థ సభ్యులు నిత్య అన్నదాతలు అని కొనియాడారు. రౌండ్ టేబుల్ సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న.. రౌండ్ టేబుల్ సేవా సంస్థ సభ్యులు మక్సూద్ అహ్మద్ ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# చిన్నారులు దేశ భవిష్యత్తుకు పునాదులు విమలాదిత్య ఐపిఎస్






భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఓక్రిడ్జ్ ఇంట ర్నేషనల్ స్కూల్ విశాఖ పట్నం ఆధ్వర్యంలో 13వ వార్షిక దినోత్స వాన్ని ప్రతి సంవత్సరం లాగానే గురువారం రెండవ రోజు ఘనంగా జరిగింది ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పి. విమలాదిత్య ఐపిఎస్ హాజరై మాట్లాడుతూ పాఠశాల విద్యా ర్థులు అద్భుతమైన విషయాన్ని థీమ్ గా తీసుకుని, ఈ ప్రకృతి మిషన్లో సమాజ జోక్యం అవసర మని ఆయన ఉద్ఘాటిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ చిన్నారులు దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థులకు వచ్చే ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసు కోవాలని, అందుకు పాఠశాల ఎంతో అనువైనదని ప్రేరణదాయకమైన విషయాలను పంచుకున్నారు. వార్షికోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులకు నయనానందాన్ని కలిగించాయని తెలిపారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి శైలా భమిడిపాటి మాట్లాడుతూ పాఠశాల గ్లోబల్ స్థాపనకు ఈ కార్యక్రమాలు సాక్షీభూతంగా నిలుస్తాయని పేర్కొన్నారు, ఎందుకంటే అకడమిక్స్, క్రీడలు, చిత్రకళలు మరియు ఇతర ప్రదర్శనలలో అనేక పతకాలు మరియు ట్రోఫీలు సాధించిన విద్యార్థులు చాలామంది విదేశీ విశ్వవిద్యాలయాలలో స్థానాలు పొందారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అతిథులు మాట్లాడిన ప్రతి అంశంలో ఈ వార్షిక "ప్రకృతి" థీమ్ ప్రత్యేకమైనదని తెలియజేసారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆకర్షణగా నిల్చిన "ప్రకృతి ప్రేమ" అనే థీమ్‌పై నిర్వహించిన సంగీత నాటకం, శ్రావ్యమైన స్వరాలతో కలిసి చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆలోచింపజేసింది.. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచాన్ని మరియు ప్రకృతిని ప్రేమించండి" అనే నినాదాన్ని ప్రతిఒక్కరికీ తెలియజేశారు.

### అక్షరాస్యత మరియు సంఖ్యా భావన శిక్షణ కార్యక్రమం

భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : స్థానిక మున్సిపల్ ఉన్నత పాటశాల లో జరుగుతున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యోమర సీ పునాది అక్షరాస్యత మరియు సంఖ్యా బావాన శిక్షణ కార్యమాన్ని రాష్ట్ర పరిశీలన బృందం మరియు డైట్ అధ్యాపకులు జీ జీ ఎస్ నాగేశ్వర రావు మరియు సారిపల్లి త్రినాదరావు లు సందర్శించి సంతృప్తి ని వ్యక్తం చేశారు మండల విద్యాశాఖాధి ఖారిణి కె అమృత బాలా మణి మాట్లాడుతూ శిక్షణ లో నేర్చు కున్న నూతనాంశాలను పాటసాలలో అమలయ్యేలా చూసే బాధ్యత ఉపాదాయ్యలదేనని తెలియజేశారు. పాఠశాల సము దాయం చైర్మన్ సి హెచ్ సింహచలం మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020 లో వచ్చిన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యా ర్థులను తీర్చి దిద్దాలని తెలియజేసారు. విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ రెడ్డి పల్లి అప్పల రాజు, వి.సత్యం, సంతోష్, సత్యనారాయణ లు శిక్షణ ఇచ్చారు.

## పబ్లిక్ ప్రకటన

**నా క్లయింటు కోరాడ శ్రీనివాస చక్రవర్తి S/o. లేటు కోరాడ. సత్యరాజు,D.No.2-24, వేములవలస, ఆనందపురం, విశాఖపట్టణం నివాసి ఇచ్చిన భోగట్టా మేరకు నా క్లయింటు కొంత ధనమును ఎవరైనా ఫైనాన్సర్ దగ్గర రుణము పొందే నిమిత్తము, నా క్లయింటు Andhra Bank, మరియు State Bank of India సంబంధించిన నా క్లయింటు యొక్క cheques కొన్నింటిని, అలాగే ప్రామిసరీ నోటులను, అలాగే సంతకం చేయబడిన తెలుపు పేపర్సును, NJS లను కొన్నింటిని, అలాగే Cheques, Promissory notes కూడా సంతకం చేయబడినవి. నా క్లయింటు సంతకం చేయబడిన Cheques, Promissory notes, white blank papers, NJS తీసుకొని two wheeler పై రుణము పొందడానికి వేములవలస రోడ్డు పై తేది: 15-12-2021న ప్రయాణం చేస్తూ ఉండగా ప్లాస్టిక్ కవర్‌లో పెట్టిన డాక్యుమెంట్స్ అన్నియూ జారిపోయినవి. నా క్లయింటు ఆ విషయాన్ని గమనించలేదు. నా క్లయింట్ యొక్క డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికన యెడల, ఆయా డాక్యుమెంట్స్‌ను నాయొక్క క్లయింటుకు అందజేయవలసినదిగా కోరుచున్నాను.**

**SANAPALA MMM KRISHNA**
**Advocate**
**Cell No: 73822 30309**

Visakhapatnam
Dt : 06-01-2022

**IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGEAT : VISAKHAPATNAM**
**I.P.15/2020**

Between :
Smt. Gorusu Usha Rani and another ...Petitioners
And
Sri Vadrapureddy Venkata Rao and 18 others ...Respondents

**NOTICE**

**To,**
**Respondent No.17 :**
**Smt. Paala Sunitha,** W/o. Paala Yerraji,
Hindu, aged 52 years, Household duties,
R/at D.No. 53-18-30/2, Near Pedda Nuyi,
Maddilapalem, Visakhapatnam-530013.

Please take notice that the above I.P.15/2020 filed by Smt. Gorusu Usha Rani against you stands posted to **24-01-2022** for your notice i.e., 17th Respondent and appearance. So you are hereby informed to appear before the Hon'ble II Addl.Senior Civil Judge Court at Visakhapatnam on **24-01-2022 at 1030 A.M.** in person or through an Advocates otherwise an ex-parte order will be passed against you.
(By Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court at Visakhapatnam)

**BEVARA SATYANARAYANA**
Advocates
# 48-5-52, Sri Nagar,
Visakhapatnam.
**Cell: 9440527406**

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**M.O.P.486 / 2019**

Between :
Aguru Sankar Rao ...Petitioner
And :
Sanjay Tiwari and others ...Respondents
To,
**R4:**
**Patchamala Rama Raju,** S/o. Suryanarayana Raju,
Residing at Door No.71-31-443,
Near Ramalayam, Trinadhapuram,
Malkapuram, Visakhapatnam - 530011.

**NOTICE**

Please take notice that the above petitioner filed the above M.O.P No.486/2019 against you and others for granting compensation for the injuries sustained by him road accident, and others the Honourable Court order notice to you and posted the matter to **02-02-2022**, for your appearance, therefore you should attend personally are through advocate on **02-02-2022 at 10.30 am.**, before the above Honourable Court, if you failed to attend, the Honourable Court will be decided the matter in your absence.

Visakhapatnam.
20-12-2021

**G.PARVATEESWARA RAO**
**Advocate**
D.NO.43-7-7, Railway New Colony
Visakhapatnam - 530 016
**Cell : 8801200039**

**IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**O.S.No.146 of 2018**

Between :
Smt. Dadi Hymavathi ...Plaintiff
And :
Surendra Kumar Chordia ...Defendant
To,
**Surendra Kumar Chordia, Son of Sumar Chand Chordia, residing at Door No.4, Ramaraju Ayer Street, Sowcarpet, Chennai-600079.**

**NOTICE**

Please take notice that the above named plaintiff has instituted the above case against you for you for Specific performance of Contract. You are hereby summoned to appear in the above court either in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above case on **08-02-2022 at 10:30 A.M.** in default of your appearance on that day the matter will be heard and disposed of in your absence.

(By Court Order)

P.V.S.KUKKUTESWARA RAO
Advocate
D.No.39-27-42/1/6, Flat No.203,
Sree Hills Apartments, Goldsmith Colony,
Vuda Colony,Madhavadhara,
Visakhapatnam - 530 018
**Cell : 9553781779**

# విజయభాను సంపాదకీయం

## వణికిస్తున్న ఒమిక్రాన్

కోవిడ్ కొత్త రకం 'ఒమిక్రాన్' ప్రపంచ దేశాలను ఠారెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం బయల్పడిన కోవిడ్-19 అతలాకుతలం చేయగా రెండవ ఉధృతిలో డెల్టా వేరియంట్ సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ఆ ఉపద్రవం నుండి ప్రపంచం పూర్తిగా కోలుకోకమునుపే దక్షిణాఫ్రికాలో కొత్తగా కనుగొన్న బి.1.1.529 (ఒమిక్రాన్)తో కలకలం రేగింది. అసాధారణ మ్యుటేషన్ల కలయికగా ఒమిక్రాన్‌ను వైద్య పరిశోధకులు పేర్కొనడమే కాకుండా డెల్టా వేరియంట్ కంటే అత్యంత ప్రమాదకారి అని ప్రాథమికంగా నిర్ధారించారు. దక్షిణాఫ్రికాలో గుర్తించిన ఒమిక్రాన్ స్వల్ప సమయంలోనే ఐరోపా దేశాలకు వ్యాపించింది. జర్మనీ, బ్రిటన్, ఇజ్రాయెల్, బాట్స్‌వానా, హాంకాంగ్, ఆస్ట్రేలియాలలో ఒమిక్రాన్ కేసులు బయట పడ్డాయి. అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒమిక్రాన్‌ను ఆందోళనకర వేరియంట్‌గా ప్రకటించి అంతర్జాతీయ ప్రయాణాలపైన కఠిన ఆంక్షలు విధించాలని, వైరస్ కట్టడి చర్యలు చేపట్టాలని, వ్యాక్సినేషన్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించింది. ఆగేయాసియా దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేసింది. ఆలస్యంగా మేల్కొన్న భారత ప్రభుత్వం యథామామూలుగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచనలు చేస్తూ లేఖలు పంపించి చేతులు దులుపుకుంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలపై ఇప్పటికైతే అచేతనావస్థలోనే ఉంది. ముంబయిలో ఒమిక్రాన్ కేసు నమోదైందన్న వార్త దేశాన్ని మరింత భయకంపితులను కావించింది.

కోవిడ్ రెండవ దశ ఉధృతికి మోడీ ప్రభుత్వ అలసత్వమే కారణమన్న వాస్తవం ప్రజలకు తెలిసిందే. వైరస్ ఆట ముగిసిందని స్వయాన అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించి ముందస్తు సన్నద్ధతకు గండి కొట్టారు. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం యావజ్జీవాలు కుంగుతాయి. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతి రోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. అనాలోచిత లాక్‌డౌన్లతో లక్షలాది వలస కూలీలు, పేదలు అన్నమో రామచంద్రా అని విలపించారు. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం భీష్మించగా సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ తన ప్రత్యేక నిధులను కాకుండా రాష్ట్రాలు తమకు కేటాయించిన విపత్తు సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వమంది. ఒక్క పరిహారం విషయంలోనే కాదు. వైద్య సదుపాయాలకు సైతం రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చింది లేదు. వైరస్ కట్టడి, సహాయ చర్యలు తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చిందంతే. ఇప్పుడు ఒమిక్రాన్ రూపంలో మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో సైతం కేంద్రం ప్రేక్షక పాత్ర వహించడం బాధ్యతా రాహిత్యం.

ఇప్పటికైతే ఒమిక్రాన్ వ్యాప్తి వేగం, అది కలిగించే తీవ్ర ఆరోగ్య లక్షణాలపై పరిశోధనాత్మకంగా నిర్ధారణ కానప్పటికీ గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. అటువంటి చిత్తశుద్ధి మోడీ సర్కారులో లోపించింది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్ఎస్ఎస్ సర్వే బట్టబయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ ఒమిక్రాన్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. ఇక వ్యాక్సిన్‌కు ఇంతవరకూ నోచుకోని వారి పరిస్థితి ఏమిటి? వ్యాక్సినేషన్ మొదలై 11 నెలలు గడిచినా మూడవ వంతు జనానికి పూర్తి స్థాయిలో టీకాలు అందలేదు. ఈ వైఫల్యం ముమ్మాటికీ కేంద్రానిదే. తతిమ్మా రాష్ట్రాలు ఒమిక్రాన్, మూడవ దశపై వేగంగా అప్రమత్తవుతుండగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సమీక్షలకే పరిమితమైంది. మరి కార్యాచరణ ఎప్పుడు? రెండవ దశ ఎ.పి లో ఎంతగా భయోత్పాతం కలిగించిందో చూశాం. ఒమిక్రాన్ కట్టడిపై రాష్ట్రం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తం కావాలి. నిధులు, వైద్య సహాయ సహకారాలపై కేంద్రాన్ని నిగ్గదీసి నిలదీసి సాధించాలి.

## విశాఖలో రేపు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రాంతీయ సదస్సు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పి అర్ సి అమలు చేయాలని ఈ నెల 8 అనగా రేపు విశాఖలో ప్రాంతీయ సదస్సును నిర్వహిస్తున్నామని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జే ఏ సి జిల్లా చైర్మన్ .వి. శ్రీనివాసరావు తెలియజేసారు. సదస్సు కరపత్రాన్ని భీమిలిలో బుదవారం విడుదల చేసారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖలు, విద్య, వైద్య రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏళ్ల తరబడి పనిచేస్తున్న అరకొర జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, పర్మినెంట్ చేస్తామన్న హామీలు అమలు కాలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పు కూడా అమలు చేయడం లేదని అన్నారు.అందుకే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన బాట పట్టనున్నట్లు, దీనికి కార్యాచరణను ఈ నెల 8న జరిగే సదస్సులో ప్రకటిస్తామన్నారు. ఈ సదస్సు ను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సదస్సుకు రాష్ట్ర జే ఏ సి నాయకులు హాజరగు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్. ఎస్. ఎన్. మూర్తి, సి అర్ పీ లు ఆ వంశీధర, త్రినాద్, అనంత లక్ష్మి, ఉద్యోగులు పాల్గున్నారు.



శ్రీకాకుళం పొన్నాడ బ్రిడ్జి దగ్గర ఇస్కాన్ జగన్నాథ మందిరాన్ని దర్శించిన యువనాయకులు, పోలాకి జడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య.



నరసన్నపేట మండలం, మడపాంలో ప్రజాప్రతినిధుల సన్మాన సభలో యువనాయకులు, పోలాకి మండల జెడ్పీటీసీ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ని శాలువాతో సత్కారం చేసిన వీఆర్ఓ సంఘం రాష్ట్ర కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు తదితరులు.

## ఐజి కి అభినందనలు తెలిపిన పద్మావతి



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్ కే వి రంగారావు ఐపీఎస్ ఇన్స్పెక్టర్ జనరల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం ఆయన కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపిన ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.పద్మావతి.

## సమకాలీన కవి సమయం

### భూతల స్వర్గం

వీడొక్కడు- వాడొక్కడు
అతనొక్కడు - ఆమెొక్కటి
అల్లాడొక్కడు ఈ పంచ భూతాలతో,
ఒక్కొక్కరించె ఆడించుచున్నాడు
అద్భుత లీలలు ఇంకొక్కడు వాడే;
ఆ, భగవంతుడొక్కడే.
ఏదో పోటు పొడ్సినట్లు ప్రొద్దునే
తయారవుతాడు సూర్యుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ
తన చుట్టూ తాను తిరుగుతూ;
సూర్యుని చుట్టూ తిరుగుతుంది
పిచ్చి తల్లి భూమి ఒక్కటి
దీనికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజూ ...'వీడొక్కడు'
ఈ చల్లని రేయిలో - నులి వెచ్చని హాయిలే
అంటూ; రాత్రి అయ్యేసరికి సోగ్గాడులా
చక్కని చుక్కలతో రాసలీలలకై;
ఆకాశ పరుపుపై తయారౌతుంటాడు చంద్రుడొక్కడు
వీడికి ఇదే పని, వేరే పనిపాటు లేదు రోజు
వీడిలానే భూతలంపై జనులు-జనాభాన్ని
అధికం చేస్తున్నారు.
రాత్రంటూ, లేకుంటే-కాకుంటే;
జనాభా తగ్గుముఖమైయ్యేదేమో!
భూమిని-భూతల స్వర్గం ఎంతగానో చేశాడు
చేస్తునే ఉన్నాడు మనిషి
ఐనా! - కాని ఆ, భగవంతుడు అడ్డు తగులుతున్నాడు
ఆ, స్వర్గ సుఃఖం అనుభవించకుండానే
మద్యంతరములోనే- ఆ, మనిషిని మాయ చేస్తున్నాడు
నన్ను మాయ చేస్తే- నా వారసులెందరో!
పుడుతునే ఉంటారు - నా ఉనికిని పురోగతిని చేస్తారు ...'వీడొక్కడు'
చంద్రుడున్న ఆకాశాన్నే అమావాస్య చీకటి చేస్తాడు
మనిషున్న భూమిని అమావాస్య చీకటి చేయడం
ఓ లెక్క!... ఆ, భగవంతునికి
వానగాడ్నో... గాలి గాడ్నో పంపించి
భూతల స్వర్గాన్ని - బుగ్గిపాటు చేస్తాడు
మా స్వర్గంకు మించే స్వర్గం ఇంకొకటి
ఉండకూడదని ఆ, భగవంతుడు మనిషై;
ఆడే తోళ్ల బొమ్మలాట
తన ఉనికిని- ఆపుకోలేకున్నాడు మనిషి
భూతల స్వర్గం చెయ్యకుండా ఉండేదుకై;
పగలు - రాత్రి
చావూ - పుట్టుకలు
మనిషై ఏర్పర్చాడు ఆ, భగవంతుడు ...'వీడొక్కక్కడు'

... కవితా రచన
యల్.సిద్ధు

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి: పంచమి సా.4.19; శతభిషం ప.11.30; సా.వ.5.53 ల 7.29.

శుక్రవారం 07-01-2022

a **మేషం** : చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. C **మిధునం** : ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికం e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కు కుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

## మహిళలు, విద్యార్థినులకు తమను తాము రక్షించుకునేందుకు ఆత్మ ధైర్యాన్ని కలిగించాలి

### - ప్రతి పదిహేను రోజులకోసారి నియోజకవర్గాల వారీగా సదస్సులు నిర్వహించాలి

### - ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆకతాయిలు నుండి మహిళలు విద్యార్థులకు తమను తాము రక్షించుకునేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ రెడ్డి పేర్కొన్నారు.

పథక సంచాలకులు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ విశాఖపట్నం వారి ఆద్వర్యం లో డి.ఆర్.డి.ఏ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల జిల్లా అధికారులు,ఎల్.సీ.సీ మెంబర్స్ మరియు ఎన్.జీ.ఓ లతో మహిళలు, పిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాల పై సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు కె.జయశ్రీ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం లో మహిళలు, పిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాల నుండి తమను తాము రక్షించుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల పై చర్చించారు. స్కూల్స్ , కాలేజెస్ లో చదవుతున్న విద్యార్థులకు, షాప్స్ , మాల్స్ ,ఇండస్ట్రీస్ మొదలైన వాటిల్లో పనిచేయుచున్న వర్కింగ్ విమెన్ తో ప్రతీ 15 రోజుల కొసారి కన్సిట్యూన్సీ వారీగా సమావేశం నిర్వహించి ఆకతాయిల నుండి, వెంటపడి వేదించేవారి నుండి తమను తాము రక్షించుకునేందుకు తగిన ధైర్యాన్ని, స్థైర్యాన్ని పెంపొందించే దిశగా అవగాహన సదస్సులు నిర్వహించవలసినదిగా తెలియచేసిరి మరియు పై విషయమై ఈ సమావేశమునకు హాజరైన అధికారులు, అనాధికారుల నుండి సలహాలు, సూచనలు తీసుకోవడమైనది ఇందులో భాగం గా ప్రతీ శుక్రవారం ను స్కూల్స్ , కాలేజెస్ లో గర్ల్స్ చైల్డ్ డే గా భావించి పాఠశాల కళాశాల యాజమాన్యం వారు విద్యార్థుల తో సమావేశం నిర్వహించి వారు ఎదుర్కొనే సమస్యల పై దృష్టి సారించి పరిష్కరించవలసినదిగా తెలియచేసిరి.

ఈ సమావేశమునకు మెంబెర్ కన్వీనర్ అయినటువంటి పథక సంచాలకులు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ , విశాఖపట్నం వారు ఈ సమావేశముల యొక్క కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అందరి అధికారులకు కమ్యూనికేట్ చేయబడునని తెలియచేసిరి మరియు సీడీపీఓ లు సంబంధిత కన్సిట్యూన్సీ ల కు లైయసన్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలియచేసిరి. ఈ సమావేశంలో

వైస్సార్సీపీ మహిళా నాయకురాలు, ఐ సీ సీ మెంబర్ పేడాడ రమణి కుమారి, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్(వైస్సార్సీపీ) యువ శ్రీ, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి విశ్వేశ్వరరావు, డబ్ల్యూ.డి &సీ డబ్ల్యూ శాఖ ఆర్జెడి జీ.చిన్మయి దేవి, డి డబ్ల్యూ & సి డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సీతమహాలక్ష్మి, బి.డబ్ల్యు & సి.డి.ఎ ఏపిడి కె ఆనంతలక్ష్మి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఏం. మహేశ్వర రావు, ఆంధ్ర యూనివర్సిటీ ఉమెన్స్ స్టూడెంట్స్ ఛైర్పర్సన్ ఎల్సీ సీ కమిటీ డైరెక్టర్ పి ఉషా, మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సీడీపీఓ లు పాల్గొన్నారు.

# భాషా వాలంటీర్లను రెగ్యులర్ చేయాలని బంద్

## వాలంటీర్లకు సంఘీభావం తెలుపుతున్న అనంతగిరి జెడ్పీటీసీ దీసరిగంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) : మాతృభాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేసి, బకాయి జీతాలు చెల్లించాలి. జిఓ.నెం-3 ను పునరుద్దరించి,చట్టబద్ధత కల్పించాలని, ఫారెస్టు పోడుభూములకు గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, 1/70 చట్టాన్ని పట్టిష్టంగా అమలు చేయాలని ఏజెన్సీ బంద్ సంపూర్ణంగా చేయడం. ఈ సందర్బంగా అనంతగిరి జడ్పీటిసి దీసరి.గంగరాజు బంద్ ను ఉద్దేశించి మాట్లాడుతూఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం స్థానిక గిరిజన యువతకు ఉద్యోగ రిజర్వేషన్ కల్పించడం చట్టవిరుద్ధమని, గౌరవ సుప్రీం కోర్టు వారు 2020 ఏప్రిల్ 22 న జిఓ నెంబర్ 3 ను రద్దు చేసినప్పటి నుండి నేటి వరకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగం భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం లేదు. అర్హుల్కైన గిరిజన ఉద్యోగ, ఉపాద్యాయులకు ఉన్న ప్రమోషన్స్ ఇవ్వడం లేదు. సుప్రీం కోర్టు తీర్పును పునర్ సమీక్ష చేయాలని గిరిజనులు పోరాడుతున్నారు. గిరిజనుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని 5వ షెడ్యూల్ క్లాజ్ 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా చట్టబద్ధత కల్పించుటకు, రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన ప్రక్రియకు చర్యలు తీసుకోకపోవడంతో గిరిజనులు తీవ్ర నిరాశతో, ఆందోళన చెందుతున్నా రన్నారు. ఆదివాసీ యువత జీవన ప్రమాణాల అభివృద్ధి కోసం నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్ పునరుద్ధరణకై జీవో నెం. 3 పునరుద్దరణ కోసం చట్టబద్ధత కల్పించాలని విశాఖ ఏజెన్సీలో సుమారు 708మంది మాతృభాష విద్యావాలంటీర్లు పనిచేస్తున్నారు. ఈ ఏడాది వారిని రెన్యువల్ చేయలేదు. గతేడాది బకాయి జీతాలు కూడా చెల్లించలేదు. దీనితో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార. రాష్ట్ర ప్రభుత్వం మాతృభాష విద్యా వాలంటీర్లను కొనసాగించకపోవడంతో తెలుగు మీడియం పాఠశాలల్లో కొత్తగా చేరిన కువి, కోదు, ఆదివాసీ, ఒరియా,కొండదొర, వంటి భాషలకు చెందిన 1, 2 తరగతుల విద్యార్థులు తెలుగు భాష అర్థం కాక విద్యను అభ్యసించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులకు సైతం కష్టతరంగా మారుతుంది. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు వారి మాతృభాషలో అనువదిస్తే తప్ప అర్థం కాదు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మాతృభాష విద్యాలంటీర్లను రెన్యువల్ చేయాలని, బకాయి జీతాలను చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాషా విద్యావాలంటీర్లు వి.రామ్మూర్తి, కె.గౌరమ్మ,జె.రాజు,ె s.శ్రీరామ్, బి.జ్యోతి,పి.అనిత, ఎస్.శంకర్, ఎస్.లక్ష్మన్, ఎస్.శివ,ఎస్.రామస్వామి, ఎమ్.భవని, పి.లీలవతి, ఎస్.సింహాద్రి, ఆర్.అప్పన్న, కె.ధర్మ, ఎస్.చిన్న బాషవాలింటిర్లు పాల్గొన్నారు. సిపిఎం మండల కార్యదర్శి సోమేల.నాగులుగిరిజన సంఘం మండలఉపాధ్యక్షులు జన్ని. సుబ్బారావు పాంగి.అర్జున్,వైస్-సర్పంచ్ టిడిపి నాయకులు వి.శంకర్,ఎమ్.రంజీత్ మరియు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాలింతలు తప్పనిసరిగా

# వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ఆహారం తీసుకోవాలి



అరకులోయ (విజయభాను న్యూస్): మండలం లోని సుంకరమెట్ట పంచాయతీ. పరిధిలోగా బంగాళావలస గురువారం జరిగిన బాలామృతం పౌష్టిక ఆహారంపంపిన్ని కార్య క్రమం లో వైస్-ఎంపీపీ కొర్ర సుమాంజలి ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంసంపూర్ణఆరోగ్యం ప్రతియొక గర్భిణీ తీసుకోనిఆరోగ్యాంగా ఉండాలన్నారు,బంగ్లా వలస గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో, బాలింతలు,గర్భిణీ స్త్రీలకు (గుడ్లు, బలామృతం) పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు కొర్ర గాసి ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు, చిన్నారు లకు సరైన పౌష్టిక ఆహారం అందించాలని తద్వారానే ఆరోగ్య కరమైన సమాజనిర్మాణం జరుగుతుందన్నారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించి, అంగన్వాడి రికార్డ్స్ ను పరిశీలించి,చిన్నారులతో కలిసి భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో ...

అంగన్వాడీ టీచర్ శాంతి, వైసీపీ అరకు మండల మహిళా అధ్యక్షురాలు సుమిత్ర, మెడికల్ స్టాప్ నీలిమ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## వైద్య శిబిరాన్ని సందర్శించిన పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ , ఏఎస్పి జగదీష్





పాడేరు (విజయభాను న్యూస్) : ఏపీ గిరిజన విలేకర్ల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం పాడేరు పట్టణంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. పట్టణంలోని శ్రీకృష్ణపురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో 350 మంది మధ్యాహ్నం తలారిసింగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన శిబిరంలో 250 మంది విద్యార్థులు వైద్య శిబిరంలో పాల్గొని చికిత్సలు పొందారు. వీరికి విశాఖపట్నం అనీల్ నీరుకొండ మెడికల్ కళాశాల వైద్యులతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొని వైద్య చికిత్సలు అందించటంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాలను పాడేరు సబ్ కలెక్టర్ బి. అభిషేక్ పాడేరు ఏఎస్పీ జగదీష్ , పాడేరు సిఐ సుధాకర్ సందర్శించి గిరిజన విలేకరులు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఎఎస్పీ జగదీష్, సిఐ సుధాకర్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు శుక్రవారం కూడా మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిరిజన విలేకరుల సంఘం డివిజన్ అధ్యక్షుడు పల్టాసింగి సూర్యారావు అన్నారు.

ఈ కార్యక్రమంలో...

14 మందితో కూడిన వైద్య బృందంతో పాటు గిరిజన విలేకర్ల సంఘం మండల అధ్యక్షుడు కొంటా దుర్గారావు, ప్రధాన కార్యదర్శి డూరు రామచంద్ర రావు, గిరిజన విలేకరుల సంఘం ప్రతినిధులు మహేష్, సునీల్, వెంకటరమణ, గిరి, మోహన్ , రమణ, డేవిడ్, రామకృష్ణ తో పాటు రెడ్ రెడ్ క్రాస్ సొసైటీ ఏజెన్సీ ప్రతినిధి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి లకు ఆచార్య చిత్ర గేయ రచయిత క్షమాపణ చెప్పాలి

### - బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఏపి రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సిరికి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (విజయ భాను న్యూస్) త్వరలో రిలీజ్ కాబోతున్న మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో ఒక పాటలో సినీ గేయ రచయిత ఆర్ఎంపి లను కించపరిచే విధంగా ఆచార్య సినిమాలో సాహిత్యం పెట్టడం జరిగిందని,

ఈ పాట మధ్యలో ఆర్ఎంపి లను కించపరిచే విధంగా "స్త్రీ ని ఏడెడో నిమరొచ్చని ఆర్ఎంపి డాక్టర్లు అయిపోతున్నారు" అనే పదం ఆర్ఎంపి లకు చులకన చేసేలా ఉండటం పట్ల బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సిరికి.శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.ఆర్ఎంపీ వైద్యులు క్వాలిఫైడ్ డాక్టర్లు వద్ద కొన్ని సంవత్సరములు పనిచేసి ఆ యొక్క అనుభవంతో అనుభవ పూర్వకంగా గ్రామీణ, పట్టణ, మురికి వాడలో రాత్రనక, పగలనక ప్రాధమిక వైద్యం చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకుంటూ సేవే పరమావధిగా బావించి సేవలందిస్తున్న ఆర్ఎంపి లను అగౌరవ పరచే విధంగా ఆచార్య సినిమా లోని ఒక సాహిత్యంలో "స్త్రీ ని ఏడెడో నిమరొచ్చని ఆర్ఎంపి డాక్టర్లు అయిపోతున్నారు" అనే పదం ఉందని కావున ఆ పదాన్ని వెంటనే తొలగించి బేషరతుగా ఆర్ఎంపి వ్యవస్థకు ఆచార్య సినిమా గేయ రచయిత క్షమాపణ చెప్పాలని బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సిరికి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# రైతు భరోసా కేంద్రంలో వరి కొనుగోలు ప్రారంభం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం తానాం గ్రామంలో అన్నంరెడ్డి అదీప్ రాజ్ పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు రైతు భరోసా కేంద్రం ద్వారా వరి కొనుగోలు ప్రారంభించారు. సాధారణ రకం వరి 1940/- 100 కిలోలు మరియు గ్రేడ్ ఎ రకం వరి 1970/- 100 కిలో లు గా ప్రభుత్వం నిర్ణయించినది.ఈ ఖరీఫ్ సీజన్లో పండిన వరిని రైతులు రైతు భరోసా కేంద్రాలు ద్వారా అమ్మకం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలోసర్పంచ్ కన్నూరు దేవి, ఎంపిపిపైల వెంకట పద్మ పరవాడ జడ్పీటిసిపైల సన్యాసిరాజు , వైస్ ఎంపిపిబంధం నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి2భూస అప్పలరాజు , రాష్ట్ర సి ఈ సి సభ్యులు శ్రీనివాసరావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కరామునాయుడు, మండల వ్యవసాయ సలహ కమిటి చైర్మన్ కోన రామారావు, ఎంపిటిసి రొంగలిసునీత ,గ్రామ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సుందరరావు, వ్యవసాయ అధికారిణి చంద్రావతి,ఎంపిడిఒ హేమసుందర రావు, సంజీవరావు, జ్యోతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తాణాం, భరణికంలో ప్రజా సంక్షేమ యాత్రకు విశేష స్పందన

## కోటి 76 లక్షలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు





పరవాడ (విజయభాను న్యూస్) : పెందుర్తి నియోజకవర్గంలో పరవాడ మండలంలో స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ తానం గ్రామం నుండి ప్రారంభించారు..ఎమ్మెల్యే కి పరవాడ మండల జడ్పీటిసి పైల సన్యాసిరాజు, తానం సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ మరియు సీనియర్ నాయకులు ఘన స్వాగతం పలికారు..అనంతరం భరణికం పంచాయతీ లో భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్ మరియు వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు సీనియర్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ తానం, భరణికం పంచాయతీల్లో 1 కోటి 76 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు కు శంకుస్థాపన లు చేశారు. 10 లక్షల రూపాయిల తో సి.సి రోడ్స్ ప్రారంభించారు.

డిజిటల్ లైబ్రరీ భవనం శంకుస్థాపన 16 లక్షలుతో చేశారు. నాడు - నేడు నిధులు తో పాఠశాల మరమ్మతులు చేపట్టిన భవనం ప్రారంభోత్సవం 1 కోటి 50 లక్షల రూపాయల తో ప్రారంభించారు. ఇలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియ ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది...తదనంతరం ఎమ్మెల్యే తానం, భరణికం గ్రామాల్లో పాదయాత్ర చేశారు. అనంతరం గ్రామ సచివాలయంలో అధికారులతో ప్రజా సమస్యలపై సుమీక్ష చేసిన శాసనసభ్యులు అదీప్ రాజ్ సమీక్ష నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి , రాష్ట్ర సి.ఈ. సి సభ్యులు పైల శ్రీనివాసరావు , వైస్ ఎంపిపి2 బుస అప్పలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , తానం ఎంపిటిసి రొంగలి సునీత, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డపు చిన్నారావు, పరవాడ ఎంపిడిఒ హేమసుందరరావు,ఇఒఅర్ డిపద్మజ , పిఅర్ డిఇ అర్జున రావు, పిఅర్ ఎఇ రామారావు, ఎఇషణ్ముఖ , ఎపిఒ భాగ్య లత, ఎపిఎంసాయి రమేష్,ఎమ్ ఇఒ సునీత , హౌసింగ్ ఎఇ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి లు వరలక్ష్మి, శ్రీనివాసరావు , మరియు ప్రభుత్వ అధికారులు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, డెక్క నూకరాజు, చీపురుపల్లి సుందరరావు,ముత్యిలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, వెన్నలపాలెం ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, నాయుడు పాలెం ఎంపిటిసి అభ్యర్థి బండారు కృష్ణ బాబు, తిక్కవాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, కావలి వాసు, వై.సి.పి నాయకులు కుంద్రపు తాతజి, బుగిడి గోవింద్, పైల రాధాకృష్ణ, పరవాడ మండల ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల కి అర్థం అయ్యే లా బోధించాలి ఎంఈఓ యల్.బి.వెంకట్రావు



అనంతగిరి(విజయభాను న్యూస్) : విద్యార్థులు కి మండలం లో ఉన్న స్కూల్స్ లో చదువు చున్న గిరిజన విద్యార్థుల కి అర్థం అయ్యేరీతిలో పిల్లలు అడిగితే మరల తెలియచేయాల ని విద్యార్థులు అర్థం అయ్యేరీతిలో బోధించాలని, ఎంఇఓ వెంకటరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఎస్జీటీ, పిజీ హెచ్ఎం లకు ఫౌండేషనల్ లిటరీస్ అండ్ న్యూమరిసి( ఎఫ్ ఎల్ ఎన్)లో భాగంగా రెండు రోజుల పాటుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పాఠశాలలో విద్య అభివృద్ధి, విద్యార్థులు విద్యసామర్థ్యంపై పెంపొందించుటకుఉపయోగపడుతుందిని ఎంఈఓ వెంకటరావు తెలిపారు.

# మండల కేంద్రంలో బంద్ విజయవంతం




కొయ్యూరు(విజయభాను న్యూస్) : కొయ్యూరు మండల కేంద్రంలో ఆదివాసి మాతృ భాషా భాష వాలంటీర్ల బంద్ నిర్వహిం చడం విజయవంతమైంది. మండల పరిధిలో ఉన్న కళాశాల పాఠశాల ప్రభుత్వ కార్యా లయాల్లో సమాచారం ఇచ్చి, గిరిజన మాతృభాష వాలంటీర్లను వెంటనే రెన్యువల్ చేయాలని జీవో నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలని, కొత్త అటవీ హక్కుల పాలసీ విధానాన్ని రద్దు చేయాలని, ఆదివాసి విద్యార్థులకు ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూరిబాబు, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, సమాచార హక్కు చట్టం సభ్యులు అర్జున్ రెడ్డి, మాతృభాషా వాలంటీర్ల సంఘం నాయకులు కొర్ర రమణబాబు, వి. సూరిబాబు, టి.చిట్టిబాబు, జి.కామేష్ పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల పంచాయతీకి కృషి

## రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్



శ్రీకాకుళం (విజయభాను న్యూస్): బూర్జ మండలంలోని లక్ష్మీదేవిపేట నుండి సోముదలవలస, డొంకలపర్తి పంచాయతీ హరిపురం వరకు గల గిరిజన గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ కావాలని ప్రజలు కోరారని, తప్పకుండా పంచాయతీని ఇస్తామని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ హామీ ఇచ్చారు. పంచాయతీని అందించడమే కాకుండా దాన్ని ప్రత్యేక పంచాయతీగా తీర్చిదిద్ది, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన పంచాయతీగా మీకది అందిస్తానని సభాపతి గిరిజనులకు హామీ ఇచ్చారు. బూర్జ మండలం అప్పలపేట పంచాయతీ పరిధిలో గల అనంతగిరిపేట మరియు గోపీదేవిపేట గ్రామాలకు బి.టి.రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొని రూ.90 లక్షల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టనున్న గోపీదేవిపేట నుండి బూర్జమానుగూఢ రహదారికి సభాపతి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా శాసనసభాపతి మాట్లాడుతూ బూర్జమానుగూఢ రహదారితో పాటు సుమారు 4 కోట్లతో నిధులతో వివిధ గ్రామాల్లో రహదారుల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని అన్నారు. హరిపురం నుండి పల్లాపురం రహదారికి రూ.2కోట్లు, గోపీదేవిపేట నుండి బూర్జమానుగూఢకు రూ.90 లక్షలు, చాకలిగూఢ నుండి బొమ్మిక రహదారికి రూ.40 లక్షలు, మదనాపురం నుండి అనంతగిపేట రహదారికి రూ.64 లక్షలు వెరశి 3కోట్ల 94 లక్షల రూపాయలతో రహదారులు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని గుర్తుచేసారు. ఈ నిధులు చాలకపోతే మరిన్ని నిధులు ఖర్చు చేసైనా రహదారులను పక్కాగా చేసి అందిస్తామని సభాపతి పేర్కొన్నారు. నూటికి నూరు శాతం గిరిజన సంప్రదాయలతో బతుకుతూ, గిరిజన భాష అయిన సవర భాషతో సంస్కృతికి ప్రతిబింబిస్తున్న ఈ గ్రామాలు పెర్మినెంట్ నోటిఫైడ్ గ్రామాలుగా లేవని, వీటితో పాటు వెన్నెలవలస, కొత్తూరు గ్రామాలు కూడా నోటిఫైడ్ ఏరియాల్లో లేవని, వీటిపై అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని అన్నారు. గిరిజనులకు మౌళికవసతులను కల్పించడమే కాకుండా గిరిజనులు పరిపాలించుకునే పంచాయతీ ఇవ్వాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం ఉందని సభాపతి తెలిపారు. లక్ష్మీదేవిపేట నుండి సోముదలవలస, డొంకలపర్తి పంచాయతీ హరిపురం వరకు గల గిరిజన గ్రామాలకు పంచాయతీ కావాలని పడాల్ కోరారని, దాన్ని ఒక ప్రత్యేక పంచాయతీగా, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన పంచాయతీగా మీకది అందిస్తానని సభాపతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి నాగ్, సీతంపేట గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి బి.నవ్య, తహశీల్దార్ కె.శ్రీరాములు, మండలపరిషత్ అధ్యక్షులు కె.సురేష్ కుమార్, మండల అధ్యక్షులు కందాపు గోవిందరావు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు బి.రామారావు, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు కె.దీప, ఉపాధ్యక్షులు బి.సూర్యారావు, కె.కృష్ణంనాయుడు, యస్.టి.సెల్ అధ్యక్షులు సురేష్, డి.సి.సి.బి సంచాలకులు జె.బలరామ్ నాయుడు, గ్రామ సర్పంచులు, ఇతర అధికారులు తదిరులు పాల్గొన్నారు.

# జివిఎంసి పరిధిలో ఉన్న ప్రతి వార్డుని పార్టీలకతీతంగా అభివృద్ధి

## రూ. 45.05 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రివర్యులు, నగర మేయర్



మధురువాడ : (విజయభాను న్యూస్ ): రూ. 45.05లక్షల వ్యయంతో కల్వర్టులు, సిసి రోడ్లు, ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గురువారం ఆయన 2వ జోన్ 5వ వార్డు పరిధిలోని స్వతంత్రనగర్, గణేష్ నగర్, సద్గురు సాయినాథ్ కాలనీలో జరుగు అభివృద్ధి పనులకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో ఉన్న ప్రతి వార్డుని పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, విశాఖనగరం పర్యాటక అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. నేడు వార్డులో రూ. 45.05లక్షలతో వివిధ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇంకా ఈ వార్డులో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నగర మేయర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి పథకంలో భాగంగా జివిఎంసి నిధుల నుండి రూ. 45.05 లక్షల వ్యయంతో 5వ వార్డులో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా ప్రకటించి అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించడం జరుగుతుందని, అందులో భాగంగా వార్డు అభివృద్ధి పథకంలో వార్డులోని అనేక సమస్యలను చేర్చి, వార్డులోని ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వార్డు అభివృద్ధి ప్రణాళికలో వార్డులో ఉన్న సమస్యలను చేర్చి అంచలంచలుగా పరిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిల్లో సభ్యులు తమ వార్డు సమస్యలను చెప్పుకునేందుకు సమయం సరిపోకపోవడంతో చాలా మంది కార్పొరేటర్లు నిరాశకు గురవుతున్నారని, దీనిని అధిగమించడానికి ''కాఫీ విత్ కార్పొరేటర్'' అనే వినూత్న కార్యక్రమం ద్వారా అధికారులతో మీ జోన్ కే వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, 6వ వార్డు ముత్తంశెట్టి ప్రియాంక, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను ఉపయుక్తంగా మార్చుకోవాలి

## - క్రియేటివ్ కామర్స్ క్లబ్ ప్రారంభం - ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్

ఏయూ (విజయభాను న్యూస్) : యువత సాంకేతికతను ఉపయుక్తంగా మార్చుకుంటూ ఉన్నతంగా రాణించాలని ఏయూ ఓఎస్డి ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. గురువారం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగంలో నిర్వహించిన క్రియేటివ్ కామర్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విస్తృతి శర వేగంగా జరుగుతోందన్నారు. దీనికి దృష్టిలో ఉంచుకుని ప్రతీ విద్యార్థి సాంకేతికతను లాభదాయకంగా నిలుపుకుంటూ సత్వర సేవలు అందించే నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. డిసిఎంఎస్ విభాగాధిపతి ఆచార్య పి.విశ్వనాథం మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్ర సంబంధ జ్ఞానంతో పాటు సెమినార్‌లు, శిక్షణ తరగతులు, విభిన్న సంస్థల నిపుణులు, పరిశ్రమల నిపుణులతో శిక్షణ తరగతులు అందించడం జరుగుతుందన్నారు. బిఓఎస్ చైర్మన్ ఆచార్య జాలాది రవి మాట్లాడుతూ విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వంతో తీర్చిదిద్దడానికి వారిలో సామర్థ్యాలను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్య ఏ.నరసింహ రావు,ఆచార్య అరుణ్ కుమార్, వై.వి రెడ్డి, ఆచార్య బి.మోహన వెంకట రామ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ఓఎస్డి క్రిష్ణమోహన్

# నేడు కొత్తపెంటలో దేవానంద స్వామీజీ ఆరాధనోత్సవాలు



- దేశ నలుమూలల నుంచి స్వామీజీ భక్తుల రాక
- హాజరుకానున్న పలు ఆశ్రమాల పీఠాధిపతులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

దేవరాపల్లి,( విజయభాను న్యూస్ ) : శ్రీ సద్గురు దేవానంద సరస్వతి స్వామిజీ మహారాజ్ (రూషీ కేష్ ) 22వ ఆరాధన మహోత్సవాలు మండలంలోని కొత్తపెంట గ్రామంలో స్వామీజీ ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించనున్నట్లు నిర్వహకులు, గ్రామ సర్పంచ్ రొంగలి వెంకటరావు (నీలిమ ) తెలిపారు. ఈ మేరకు గ్రామంలోని స్వామీజీ ఆశ్రమంలో దేవానంద స్వామి ఆధ్యాత్మిక జీవన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్వామిజీ ఆశ్రమాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నట్లు వివరించారు. ఈ ఆరాధనోత్సవాల కు దేశం నలుమూలల నుంచి స్వామీజీ భక్తులు, శిష్యులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు. అలాగే ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనాలకు పలు ఆశ్రమాల పీఠాధిపతులు హాజరు కానున్నట్టు వివరించారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, నగర సంకీర్తన, భగవద్గీత పారాయణం,మహాత్మలు ప్రవచనాలు, భారీ అన్నసమారాధన కార్యక్రమాలు జరుగుతాయని దేవా నంద స్వామి ఆధ్యాత్మిక జీవన సంఘం ఉప కోశాధికారి సిహెచ్ నాగభూషణం తెలిపారు.

# తెరుచుకోని ఎస్‌బిఐ వినియోగదారుల సేవా కేంద్రం




మూతపడిన ఎస్‌బిఐ వినియోగదారుల సేవా కేంద్రం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల సేవా కేంద్రం మూతపడింది. గత ఆరు నెలలుగా నిర్వాహకులు కేంద్రం తెరవకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొయ్యూరు పరిసర ప్రాంతాల ప్రజలు వందల సంఖ్యలో వినియోగదారుల సేవా కేంద్రం వద్ద వ్యక్తిగత ఖాతాలు తెరచుకున్నారు. తీరా ఇప్పుడు లావాదేవీలు జరుపుకుందామంటే సేవా కేంద్రం తెరుచుకోలేదు. కొయ్యూరు గ్రామానికి 30 కిలోమీటర్ల దూరంలో గొలుగొండ మండలంకు చెందిన ఏజెన్సీ లక్ష్మీపురంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్ బ్రాంచ్ ఉంది. వ్యయప్రయాసలు పడి అంతదూరం వెళ్లలేక ఎస్బిఐ ఖాతాదారులు అయోమయంలో పడ్డారు. స్థానికులకు ఇవ్వకుండా వినియోగదారుల సేవా కేంద్రాన్ని 45 కిలోమీటర్ల దూరంలో ఉంటున్న వ్యక్తికి ఇవ్వడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎస్బిఐ అధికారులు స్పందించి కొయ్యూరులో వినియోగదారుల సేవా కేంద్రంలో లావాదేవీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

### కోడిపందాలపై దాడులు

**- అదుపులో తొమ్మది మంది...రెండు కోడిపుంజులు స్వాధీనం - మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు**

మాకవరపాలెం : కోడిపందాలపై దాడులు నిర్వహించి 9 మందిని అరెస్టు చేసినట్లు మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. మాకవరపాలెం మండలం తమ్మయ్యపాలెం గ్రామ శివారులో కోడిపందాల శిబిరంపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడిలో తొమ్మిది మంది ముద్దాయిలతో పాటు రెండు కోడిపుంజులను, రూ.3520 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఆదివాసీ మాతృభాష వాలంటీర్ల ను రెన్యూవల్ చేసే వరకు ఉద్యమం ఆగదు

**- జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ కు చట్టబద్ధత పై కార్యరూపం దాల్చాని టి.ఏ.సి తీర్మానం - ఆదివాసీలు హక్కులు కోరడం నేరమా?**
**- ఆదివాసీ ఉద్యమం పై నిర్బంధం ను ఖంచండి. - అక్రమ అరెస్ట్ కు నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలకు పిలుపు.గిరిజన సంఘం**






పాడేరు (విజయభాను న్యూస్) : ఆదివాసీ మాతృభాష విద్య వాలంటీర్లు ను రెన్యూవల్ చేయాలని, జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని, విద్యార్థులకు స్కాలర్ షిప్,మెస్ చార్జీలు పెంచాలని, కేంద్ర అటవీ సంరక్షణ చట్టం 1980 ను కేంద్ర ప్రభుత్వం సవరణకు వ్యతిరేకంగా జనవరి 6 న రాష్ట్ర వ్యాప్తంగా మన్యం బంద్ కు గిరిజన సంఘం,ఆదివాసీ మాతృభాష విద్య వాలంటీర్ల సంఘం,ఎస్.ఎఫ్.ఐ పిలుపునిచ్చాయి.ఏజెన్సీకేంద్రం పాడేరు లో ఉదయం 5 గంటలకే మన్యం బంద్ ను గిరిజన సంఘం కార్యకర్తలు మొదలు పెట్టారు.ప్రభుత్వ నిరంకుశంగా వ్యహరించి ఆర్.టి.సి బస్ ను నడపడానికి పూనుకుంది. ఆందోళన కారులు అడ్డుకున్నారు. మరల 9 గంటలకు మరో బ్యాచ్ ఐ.టి.డి.ఏ ఆవరణలో ప్రవేటు వాహనాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ విద్య సంవత్సరం ఆగస్టు 16 న ప్రారంభమైన ఆదివాసీ విద్య బోధన నేటికి ప్రారంభించలేదని, పోరాట ఫలితంగానే పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసీ మాతృభాష విద్య వాలంటీర్లు ను రెన్యువల్ చేసిన ప్రభుత్వం విశాఖ, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న వారిని రెన్యూవల్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారని, ఐ. టి.డి.ఏ పాలక మండలి సర్వ సభ్య సమావేశం ఆమోదించిన తీర్మానంను అధికారులు అమలు చేయకుండా ఆదివాసీ మాతృభాష విద్య వాలంటీర్ల పట్ల నిరంకుశంగా వ్యహరించడం తగదని,ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మాతృభాష విద్య అవసరం పై ఉద్యమాలు జరుగుతున్న గిరిజన సలహా మండలి(టి.ఏ.సి) సభ్యులు నిమ్మకు నిరువెత్తినట్లు ఉన్నారని ఆరోపించారు. జిఓ నెంబర్ 3 రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని టి.ఏ.సి చేసిన తీర్మానం కార్యాచరణ కు రాలేదని,5 షెడ్యూల్డ్ క్లాజ్ 2 ప్రకారం కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరల కు అనుగుణంగా స్కాలర్ షిఫ్, మెస్ ఛార్జిలు పెంచలేదని,విద్యార్థులకు పౌష్టికాహారం లేక రక్తహీనత బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివాసుల అడవి నుండి గెత్తివేసి,గనులు దోచుకోవడానికి అటవీ సంరక్షణ చట్టం 1980 ను సవరించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను ఖండించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హక్కుల కోసం ఉద్యమాలు చేస్తుంటే నాయకులపై,గిరిజనులపై పోలీస్ నిర్బంధం ప్రయోగించడం దారుణంగా ఉందని, ఉద్యమాన్ని అణిచివేత తో ఏజెన్సీ ప్రాంతంలో హక్కుల పోరాటాన్ని నిరుగారుస్తున్నారని అన్నారు. నిర్బంధం తో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని అన్నారు.అనంతరం పోలీసులు అరెస్టు చేసిన వారిలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అప్పలనర్స, జిల్లా అధ్యక్షుడు పి.లక్కు,జిల్లా ఉపాధ్యక్షుడు కె.నరసయ్య, ఆదివాసీ మాతృభాష వాలంటీర్ల సంఘం జిల్లా కన్వీనర్ సర్బ నాయుడు, మర్రి చిట్టిబాబు, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి కె.ప్రభుదాస్, వరహాల బాబుతో పాటు పాడేరు లో సుమారు 45 మందిని అరెస్ట్ చేశారు.అరెస్టు చేసిన వారిని కొద్ది మందిని హుకుం పేటకు తరలించి,పాడేరు పోలీస్ స్టేషన్ లో మిగిలిన వారిని ఉన్నచారు. గిరిజన సంఘం,బాష వాలంటీర్లు కలియ తిరుగుతూ బంద్ విజయవంతం చేశారు.ఈ బంద్ లో సిపిఎం మండల కార్యదర్శి ఎల్.సుందరరావు,సి.ఐ. టి.యు జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకర్, మద్దతు తెలిపారు.

అక్రమ అరెస్ట్ కు నిరసన ప్రదర్శనలు : ఏజెన్సీ లో ఆదివాసీ మాతృభాష వాలంటీర్లు అక్రమ అరెస్టు కు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని గిరిజన సంఘం,బాష వాలంటీర్లు కు గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుందని అన్నారు.అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని ప్రభుత్వానికి హచ్చరించారు.

# భీమవరం యూత్ తో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు బుజ్జి బాబు తో సమావేశం

అనంతగిరి (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు యూత్ తో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు మండలం లో గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామం లో కార్యకర్తలు తో బుజ్జి బాబు వచ్చేది మన తెలుగుదేశం ప్రభుత్వం మేనని కార్యకర్తలు అందరు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ యువత ముందు కు రావాల ని పంచాయతీ పరిధిలో ఉన్న యువత పార్టీ కార్యక్రమం ము లో చురుకుగా పాల్గొనలాని మండల పరిధిలో యువత తో సమావేశం ఏర్పాటు చేస్తామ ని బుజ్జి బాబు, ఆనంద్, జోగులు,తెలిపారు యువత రవి, మహేష్, మాట్లాడుతూ మేము పార్టీ కి పని చేస్తామ ని రాష్ట్రము లో చంద్రబాబు ని గెలిపించే వరకు పార్టీ కి పని చేస్తాం అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమం లో భీమవరం యూత్, కృష్ణ, రామకృష్ణ, మహేష్, సాయి, మణి, ఈశ్వర్ పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ పై పంజాబ్ కాంగ్రెస్ చేసిన దుశ్చర్యకు వ్యతిరేకంగా

# బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : బీచ్ రోడ్ లో ఉన్న కాళీ మాత మందిరం వద్ద మన ప్రధాని నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటనలో ప్రధాని మోడీ పై పంజాబ్ కాంగ్రెస్ చేసిన దుశ్చర్యకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజ్యసభ ఎంపీ జివిఎల్.నరసింహారావు మాట్లాడుతూ మోడీ పంజాబ్ పర్యటనలో భాగంగా హెలికాప్టర్ లో వెళ్లేందుకు వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో వెళ్లేందుకు పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వానికి ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ కూడా వారు ఎటువంటి భద్రతా చర్యలు చేపట్టకుండా మోడీ ప్రయాణించే కాన్వాయ్ ను కొందరు కాంగ్రెస్ అల్లరి మూకలు రైతుల ముసుగులో అడ్డుకొని మన ప్రధానిని సుమారు ఇరవై నిముషాల పాటు పైరియాణా ఫ్లైఓవర్ పైన ఆపి మోడీ పర్యటనను అడ్డుకున్నారని, ప్రధాని మోడీ కి రక్షణ కల్పించడంలో పంజాబ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రంలో బీజేపీ పరిపాలన మరియు మోడీ హవాను ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఈవిధమైన నీచ రాజకీయాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ పివి ఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.సుహాసిని ఆనంద్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానంద రెడ్డి, బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా ఇంచార్జి ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన




కార్యదర్శి ప్రసాద్, కొప్పిశెట్టి, జగపతి రాజా బహదూర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ వర్మ, బోగాది స్వామి నాయుడు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ మరియు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన తెలియజేశారు.

## 400 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : దుంప గ్రామ శివారులో 400 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసినట్లు మంప ఎస్సై లోకేష్‌కుమార్ తెలిపారు. గురువారం గ్రామ శివారులో తమ సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో సారాకు తయారు చేసిన 400 లీటర్ల పులుపున ధ్వంసం చేయడం జరిగిందన్నారు.

# రసవత్తరంగా వైఎస్ఆర్ కప్ ప్రీక్వార్టర్ ఫైనల్

**- బ్యాంటింగ్ విధ్వంసానికి వేదికైన పోర్టు స్టేడియం - క్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించిన 4 టీంలు - నేడు క్వార్టర్ ఫైనల్**

**- ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లకు టాస్ వేసిన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, బ్రాహ్మణ్ కార్పొరేషన్ చైర్మెన్ సీతంరాజు సుధాకర్**






విశాఖపట్నం (విజయభాను స్పోర్ట్స్ న్యూస్) :

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని విశాఖనగరంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ఆద్వర్యంలో గత నెల 21న ప్రారంభించిన వైఎస్ ఆర్ కప్ మెగా క్రికెట్ టోర్నమెంటు మెదటి దశ, ఫూల్ ఫైనల్ దశ ముగించుకొని గురువారం ప్రీక్వార్టర్ ఫైనల్ దశకు చేరుకుంది. సూపర్ నాకౌట్ పద్దతిలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లో 8 టీంలు తలపడగా గెలుపొందిన నాలుగు టీంలు క్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించాయి. క్వార్టర్ ఫైనల్ కు అర్హత సాధించిన టీంలలో పి ఆర్ ఎన్ ఎ డి-11 90/2 టీం, ఎస్ వి ఎల్ ఎన్ టీం, శ్రీ పెంటమాంబ టీం మరియు జుబేర్ న్యూకాలనీ టీంలు ఉన్నాయి. గురువారం జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్ మెదటి మ్యాచ్ క్రికెట్ లవర్స్ మరియు పిఆర్ ఎన్ ఏ డి-11 టీంల మధ్య జరిగింది. మెదటి బ్యాంటింగ్ చేసిన పిఆర్ ఎన్ ఏ డి-11 టీం నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 170 పరుగుల భారీ స్కోర్ సాధించింది.పిఆర్ ఎన్ ఏ డి టీం లో కే వంశీ 6 సిక్స్ లు, 3 ఫోర్లతో 26 బంతుల్లో58 పరుగులు చేయగా, దివాకర్ 14 బంతుల్లో 8 సిక్స్ లు, 3 ఫోర్లతో 61 పరుగులు చేసాడు.దివాకర్ కేవలం 12 బంతుల్లోనే 50 పరుగులు సాదించాడు. దివాకర్, వంశీలు బ్యాట్ తో విధ్వంసం సృష్టించారు. అనంతరం బరిలోకి దిగిన క్రికెట్ లవర్స్ టీం 6 వికెట్ల నష్టపోయి పది ఓవర్లు ముగిసేసరికి 76 పరుగులు మాత్రమే చేయగలిగి 94 పరుగులు తేడాతో ఓటమి చెందింది. అనంతరం జరిగిన రెండవ మ్యాచ్ లో సింగమాంబ-11 మరియు ఎస్ వి ఎల్ ఎన్ టీంలు తలపడ్డాయి. మెదటి బ్యాంటింగ్ చేసిన ఎస్ వి ఎల్ ఎన్ టీం నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 138 పరుగుల భారీ స్కోర్ సాధించింది. మనోజ్ సాయి రాం 8 సిక్సులు, 2 ఫోర్లతో 22 బంతుల్లో 64 పరుగులు సాధించాడు.అఖిల్ 3 సిక్సులు, 1 ఫోర్ తో 12 బంతుల్లో 29 పరుగులు సాధించాడు. వీరిద్దరూ ఆరవ వికెట్ కు 32 బంతుల్లో 100 పరుగులు బాగస్వామ్యం నెలకొల్పారు. 139 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన సింగమాంబ టీం 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టపోయి 77 పరగులు సాధించి ఓటమి చెందింది. 22 బంతుల్లో 64 పరుగులు సాదించిన ఎస్ వి ఎల్ ఎస్ టీం ఆటగాడు మనోజ్ సాయి రాంకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అభించింది. మనోజ్ అఖిల్ ఇద్దరూ స్టేడియంలో బ్యాంటింగ్ మెరుపులు మెరిపించారు. అనంతరం జరిగిన మూడవ మ్యాచ్ లో శ్రీ పెంటమాంబ (74/1) ఉప్పాడ (4/5) టీంలు తలపడ్డాయి. మెదట బ్యాటింగ్ చేసిన ఉప్పాడ టీం నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 101 పరుగులు సాదించింది.102 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన పెంటమాంబ టీం 10 ఓవర్లలో 105 పరుగులు సాధించి విజయం సొంతం చేసుకుంది. చివరి బంతికి 3 రన్స్ కావల్సిఉండగా తమ్మయ్య శ్రీను చివరి బంతికి సిక్స్ కొట్టి టీంకు విజయాన్ని అందించాడు. చివరి బంతికి 6 కొట్టి టీంను గెలిపించడమేకాక 30 బంతుల్లో 49 పరుగులు సాదించినందుకు గాను అతనికి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ప్రీక్వార్టర్ ఫైనల్ లో జరిగిన చివరి మ్యాచ్ లో జుబేర్ న్యూకాలనీ జట్టు సూరాడ జెపి కింగ్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన జుబేర్ న్యూకాలనీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 150 పరుగులు సాధంచింది. అనంతరం 151 పరుగులు భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సూరాడ జేపి కింగ్స్ జట్టు పది ఓవర్లలో 4 వికెట్టు కోల్పోయి 133 పరుగులు చేసి 17 పరుగులు స్వల్ప తేడాతో ఓటమి చెందింది. బుజేర్ న్యూకాలనీ జట్టు ఆటగాడు సునీల్ 8 సిక్స్ లు, 1 ఫోర్ సహాయంతో 15 బంతుల్లో 57 పరుగులు సాధించి నాటౌట్ గా నిలిచాడు. ఇతను కేవలం 12 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించాడు. సూరాడ జెపి కింగ్స్ జట్టు గట్టిపోటీ ఇచ్చి స్వల్పతేడాతో ఓటమి చెందింది. జేపి కింగ్స్ ఆటగాడు ప్రవీణ్ 27 బంతుల్లో 8 సిక్స్ లు, 1 ఫోర్ సహాయంతో 59 పరుగులు సాదించాడు. క్రీడా స్ఫూర్తిని పదర్శిస్తూ జుబేర్ టీం అటగాళ్ళు ప్రవీణ్ అటతీరుకు చప్పట్లతో ప్రశంసించారు. 15 బంతుల్లో 57 పరుగులు సాదించిన జుబేర్ టీం అటగాడు సునీల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అభించింది. ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్ లకు ఎంఎల్ సి వరుదు కళ్యాణి, బ్రాహ్మణ్ కార్పొరేషన్ చైర్మెన్ సీతంరాజు సుధాకర్, ఉత్తర నియోజక వర్గ సమన్వయ కర్త, నెడ్ క్యాప్ చైర్మెన్ కేకేరాజు. కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి వేర్వేరు మ్యాచ్ లకు టాస్ లు వేసారు. అనంతరం గెలుపొందిన టీంలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు, ఓటమి చెందిన టీంలకు టోర్నీ గుర్తుగా మెడల్స్ అందజేసారు. మరోవైపు జుబేర్ న్యూకాలనీ టీం సూరాడ జెపి కింగ్స్బు-11 టీంల మధ్య జరిగిన చివరి మ్యాచ్ ను తిలకించేందుకు ప్రేక్షకులు బారులు తీరారు. ప్రేక్షకులతో స్టేడియం కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో జివిఎంసి డిప్యూటీ చైర్మెన్ లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివస్, జివిఎంసి కోప్సన్ మెంబర్ బెహరా బాస్కర్, కార్పొరేటర్లు పివి సురేష్, బిపిన్ కుమార్ జైన్, వైకాపా నాయకులు దొడ్డి కిరణ్, తిప్పల దేవన్ రెడ్డి, మిలీనియం శ్రీధర్ రెడ్డి, వైఎస్ ఆర్ కప్ నిర్వాహక బృందం సబ్యులు విజయ్ మోహన్, పల్లవి, జేమ్స్ స్టీఫెన్, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.





### క్వార్టర్ ఫైనల్ లో నాలుగు మ్యాచ్ లు

*నేడు (శుక్రవారం) జరగనున్న వైఎస్ ఆర్ కప్ క్వార్టర్ ఫైనల్ లో నాలుగు మ్యాచ్ లు జరగనున్నాయి. గురువారం నాడు జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్ లో విజయం సాదించిన నాలుగుటీంలు, లక్కీడిప్ ద్వారా నేరుగా క్వార్టర్ ఫైనల్ కి అర్హత సాధించిన నాలుగు టీంలతో నేడు తలపడనున్నాయి.*

*ఉదయం 7.30గంటలకు అశోక్ వారియర్స్ బిసిఐ (37/1) పిఆర్ ఎన్ ఏ డి-11 (90/2) జట్లు తలపడనున్నాయి. 9:30 గంటలకు ఎస్ వి ఎల్ ఎన్ టీం (89/3) అనకాపల్లి-11 టీంలు తలపడనున్నాయి. 11:30 గంటలకు శ్రీ పెంటమాంబ టీం (74/1) మద్దెల పాలెం-11 టీంలు తలపడనున్నాయి. క్వార్టర్ ఫైనల్ చివరి మ్యాచ్ లో జుబేర్ న్యూకాలనీ-11 (42/1) 64 వారియర్స్ (64/5) టీంలు మద్యాహ్నం 1:30గంటలకు తలపడనున్నాయి.*



# రూ. 49.90 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రూ. 49.90 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి. గురువారం ఆమె వార్డు కార్పొరేటర్ వి. ప్రసాద్ తో కలిసి 5వ జోన్, 50వ వార్డు లో మురళీ నగర్, మాధవధార ప్రాంతాలలో భూగర్భ మురుగునీటి పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి పథకంలో భాగంగా జివిఎంసి నిధుల నుండి రూ. 49.90 లక్షల వ్యయంతో 50వ వార్డులో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్. జగన్మోహన్ రెడ్డి విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా ప్రకటించి అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించడం జరుగుతుందని, అందులో భాగంగా వార్డు అభివృద్ధి పథకంలో వార్డులోని అనేక సమస్యలను చేర్చి వార్డులోని ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వార్డు కార్పొరేటర్ వి. ప్రసాద్ వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళుతూ ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నారని తెలిపారు. వార్డు అభివృద్ధి ప్రణాళికలో వార్డులో ఉన్న సమస్యలను చేర్చి అంచలంచలుగా పరిష్కరిస్తామని తెలిపారు. కౌన్సిల్లో సభ్యులు తమ వార్డు సమస్యలను చెప్పుకునేందుకు సమయం సరిపోకపోవడంతో చాలా మంది కార్పొరేటర్లు నిరాశకు గురవు తున్నారని, దీనిని అధిగమించడానికి "కాఫీ విత్ కార్పొరేటర్" అనే వినూత్న కార్యక్రమం ద్వారా అధికారులతో మీ జోన్ కే వస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శంకర్రావు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు వైఎస్ఆర్సి పి సీనియర్ నాయకులు భరణికాన రామారావు, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్స్ బిల్లులు చెల్లించండి

## గ్రేటర్ కమిషనర్ ను కలిసిన కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు



విశాఖ సిటీ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు సమక్షంలో సంక్రాంతి పండుగ నిమిత్తము బిల్లు చెల్లింపులు జరపాలని జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీ శా ని కలిసి వినతి పత్రం సమర్పించిన జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ బిల్లులు చెల్లించేందుకు హామీ ఇచ్చారు.

అనంతరము జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరీ -2022 ను కేకే రాజు ఆవిష్కరణ చేశారు.

ఈకార్యక్రమములో అధ్యక్షులు వీరారెడ్డి, కన్వీనర్ గొంప చంద్రమౌళి,సెక్రటరీ సాధురావు, జాయింట్ సెక్రటరీ రమేష్ మరియు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జివిఎంసి కమిషనర్ ను కలసిన నేవల్ అధికారులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ-2022 మిలాన్ - 2022 ఫిబ్రవరి నెలలో జరుగుతున్న సందర్భంగా నేవల్ అధికారుల బృందం జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశను కలిసారు. గురువారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో ఆయన ఛాంబర్లో కలసిన నేవల్ అధికారులు ఫ్లీట్ రివ్యూ సందర్భంగా జివిఎంసి నిర్వహించే పాత్రపై సమీక్షించారు. నగరానికి ప్రముఖులు వస్తున్న సందర్భంగా బీచ్ రోడ్డులో విద్యుద్దీకరణ, పారిశుద్యం, పచ్చదనం, త్రాగునీటి సదుపాయం కల్పించుట, కుక్కలు, పశువుల సంచారం నియంత్రణ, బీచ్ రోడ్డులో పరిమిత దుకాణాలకు అనుమతి మొదలైన అంశాలపై చర్చించారు. ప్రముఖులు వచ్చే మార్గంలోను, వారి వసతి పరిసర ప్రాంతాలలోను పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు, రోడ్లు, కల్వర్టులు, కాలువలు మొదలగునవి మరమ్మత్తులు చేపట్టడం వంటి పనులు చేపట్టాలని చర్చించారు.

ఈ కార్యక్రమంలో నేవల్ అధికారులతో పాటు, జివిఎంసి ప్రధాన ఇంజనీరు, పర్యవేక్షక ఇంజనీరు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ సౌజన్యంతో బీట్ గార్డ్స్ నియామకం







విశాఖ సిటీ (విజయభాను న్యూస్): విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఉత్తర్వుల మేరకు రానున్న పండుగలను దృష్టిలో పెట్టుకొని, విశాఖపట్నం సిటీ లో గల సముద్రపు తీర ప్రాంతమంతా సందర్శకుల తాకిడితో ఉంటున్నందున, సందర్శకులు ఎటువంటి సముద్రపు నీటి ప్రమాదానికి గురికాకుండా ఉండేందుకుగాను తీసుకున్న చర్యలలో భాగంగా, సీఎంఆర్ గ్రూప్ అధినేత మావూరి వెంకటరమణ సౌజన్యంతో, 30 మంది బీచ్ గార్డులను నియమించడం జరిగినది. ఈ సందర్భంగా డి సి పి-1 కుమారి గౌతమి శాలి మాట్లాడుతూ సందర్శకులు సముద్రపు తీర ప్రాంతం సందర్శించినప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండాలని మరియు సందర్శకులు సౌకర్యార్థం ఈ ముప్పై మంది స్విమ్మర్స్/ బీచ్ గార్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఏ. విజయ నిర్మల, తొమ్మిదవ వార్డ్ కార్పొరేటర్ వి. స్వాతి, సీ ఎం ఆర్ గ్రూప్ అధినేత మావూరి వెంకట రమణ, పోలీస్ అధికారులు ఎడ్మిన్ ఎ డి సి పి రాజానీ, ఎస్ బి ఈ డి సి పి ఆనంద రెడ్డి, ఈస్ట్ ఏ సి పి హర్షిత్ చంద్ర, మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రామారావు, ఆరిలోవ ఇన్స్పెక్టర్ ఇమాన్యుల్ రాజు, ఎస్ ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గీతం రీసెర్చి అడ్మిషన్లు ఫిబ్రవరి 12న "ఆర్‌సెట్"

సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో 2021-22 విద్యా సంవత్సరానికి గాను పి.హెచ్.డి ప్రవేశాలకు ధరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గీతం రీసెర్చి అండ్ కన్సల్టెన్సి డైరక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు గురువారం ఒ ప్రకటనలో తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మశీ, మేనేజ్‌మెంట్, లా, సామాజిక శాస్త్ర విభాగాలలో పిహెచ్‌డి ఫుల్‌టైమ్ మరియు పార్ట్ టైమ్ ప్రవేశాలకు ఈ ఏడాది ఫిబ్రవరి 12వ తేదీన రీసెర్చి ఎంట్రన్స్ టెస్ట్ (ఆర్‌సెట్) ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్ విధానంలో ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షలో లభించే మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్యూలను నిర్వహించి అర్హులైన వారికి ప్రవేశం కల్పిస్తామన్నారు. యుజిసి నెట్ మరియు స్టేట్ స్లెట్ ర్యాంకర్లుకు, ఎంఫిల్ డిగ్రీ ఉన్నవారికి, ప్రభుత్వ శాఖలలో, పరిశోధన సంస్థలలో పనిచేసేవారికి ప్రవేశ పరీక్షలో మినహాయింపు ఇస్తామన్నారు. ఆసక్తి గల వారు గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని జనవరి 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు సమర్పించాల్సిందిగా సూచించారు.

**ఎమ్.వి.వి.ఎస్.మూర్తి రీసెర్చి ఫెలోషిప్:**

గీతం పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన వారిలో నెట్, స్లెట్, గేట్ స్కోర్ ఆధారంగా ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ. 20 వేల చప్పున డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి రీసెర్చి ఫెలోషిప్ ను అందజేస్తామని తెలిపారు. అలాగే రూ. 10 వేల రూపాయలు జూనియర్ రీసెర్చి ఫెలోషిప్‌లు అందిస్తామని పేర్కొన్నారు.

# లెప్రసి కేంద్రంలో అనాథలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

## రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతమ్ రాజు సుధాకర్



డాబాగార్డెన్స్( విజయభాను న్యూస్ ) : గ్రేటర్ విశాఖ 36వ వార్డు మిసెస్ ఎ.వి.ఎన్. కాలేజీ ఎదుట వున్న ప్రేమ సమాజం లెప్రసి కేంద్రంలోని అనాధులకు గురువారం సాయంత్రం రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ చేతులుమీదుగా రగ్గులు, పళ్ళు పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లెప్రసీ కేంద్రంలో వున్న అనాధ వృద్దుడ్ని సీతంరాజు సుధాకర్ చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ, ప్రేమ సమాజం లో ఉన్న లెప్రసి కేంద్రంలో అనాథలకు అన్ని విధాలుగా అండ గా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పచ్చరపల్లి రాము, 37వ వార్డు అధ్యక్షులు నొల్లి పోతుస్వామి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రెయ్యి డేవిడ్ రాజ్ రేవతి, వైఎస్సార్సీపీ నాయకులు, సౌత్ హాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబిల్లి ప్రభాకర్, పి.వి.నరసింహారెడ్డి, బుద్ధల హరి కృష్ణ, నమ్మి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత జిల్లా లక్ష్యం

## పార్లమెంట్ సభ్యులు మరియు రహదారి భద్రతా కమిటీ అధ్యక్షులు కింజరాపు రామ్మోహన నాయుడు




శ్రీకాకుళం : జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా చేయడమే లక్ష్యమని పార్లమెంట్ సభ్యులు మరియు రహదారి భద్రతా కమిటీ అధ్యక్షులు కింజరాపు రామ్మోహన నాయుడు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ జాతీయ రహదారిపై శత శాతం ప్రమాదాలు నివారించుటకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలతో పాటు ప్రత్యేక చర్యలు చేపట్టి జిల్లాను ప్రమాద రహితంగా చేయుటకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఆరు లైన్ల జాతీయ రహదారి పనులు వేగంగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. రహదారులు ఆధునాతనం కావడంతో వాటిపై ప్రయాణ వేగం పెరగడం, ప్రమాదాలను కొని తెచ్చుకోవడం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చక్కటి సౌకర్యాన్ని ప్రయోజనకరంగా ఉపయోగించుకో వలసిన అవసరం ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన పేర్కొంటూ ఎక్కడైతే వేగం అధికంగా ఉంటున్నాయో ఆ ప్రదేశాల్లో స్పీడ్ గన్ లను పెట్టుటకు చర్యలు చేపడుతున్నామని, కూడళ్ల వద్ద ఎల్ఇడి దీపాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వేగ నియంత్రణకు ఆటోమేటిక్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఏటిఎంఎస్) ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో టోల్ ప్లాజాల వద్ద ప్రయాణీకులకు తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు, వివిధ ప్రదేశాల్లో సైన్ బోర్డుల ఏర్పాటుకు పార్లమెంట్ సభ్యులు నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రహదారి భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కార్యక్రమాలను విస్తృతస్థాయిలో పెంచుకోవాలని తద్వారా ప్రమాదాలు జరగకుండా చూసుకోవడం, కుటుంబాలకు భరోసాగా నిలవాలని పిలుపునిచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని అదేసమయంలో ఇంకా చేపట్టవలసిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో అండర్ పాస్ లు అవసరం ఉందని వాటిని ఏర్పాటు చేయాలని జాతీయ రహదారి సంస్థ అధికారులను ఆదేశించారు.

జాతీయ రహదారి పనులు పూర్తి అయిన వెంటనే రహదారి భద్రత కమిటీ సభ్యులతో పాటు తనిఖీ చేస్తామని ఆయన చెప్పారు.

రహదారులపై గుంతలను తక్షణం మరమ్మతు పనులు లేదా కొత్త రహదారులు నిర్మాణాలు చేపట్టాలని, రహదారి ప్రక్కన ఉన్న తుప్పలను తొలగించాలని ఆయన ఆదేశించారు.

**మానవతా వాదులకు ప్రోత్సాహకాలు**

రహదారి ప్రమాదాల్లో చిక్కుకున్న వ్యక్తులకు తక్షణ సహాయం చేస్తున్న మానవతా వాదులకు ప్రోత్సాహకాలను అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రమాదంలో ఉన్న వ్యక్తులకు యుద్ధప్రాతిదికన ఆసుపత్రుల్లో చేర్పించడం, సహాయం చేయడం వలన ఒక నిండు జీవితానికి పునర్జన్మ అందించినట్లు ఉంటుందని చెప్పారు. మానవతావాదులను సముచితంగా గౌరవించడం జరుగుతుందని చెప్పారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com